**మంచిమాట**
నీ తప్పును ఈరోజు కప్పిపుచ్చుకున్నంత మాత్రాన, రేపటి దాని పర్యవసానాన్ని తప్పించుకోలేవు.

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 55 గురువారం, నవంబర్ 20, 2025 , పేజీలు - 12 వెల : 2/-



## బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

**శతజయంతి ఉత్సవాల్లో క్రికెటర్ టెండూల్కర్**

పుట్టపర్తి, 19 : సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు మిగతా2లో...

## అందరినీ ప్రేమించు..
# అందరినీ సేవించు

**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**

**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**

**సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ**




పుట్టపర్తి,నవంబర్19: సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తో ంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. మిగతా2లో...

## ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయిబాబా

**ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా**

**శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**




## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

**రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క**




హైదరాబాద్,నవంబర్19: రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన మిగతా2లో...

## పాలనలో ఇందిరాగాంధీ
# ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ





హైదరాబాద్,నవంబర్19: పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు మిగతా2లో...

## శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**- బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్**




## లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు
# ఇచ్చాం: బండి



కరీంనగర్,నవంబర్19: నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. నక్సల్స్ లొంగి పోవాలని పదేపదే కేంద్రం హెచ్చరిస్తూ మిగతా2లో...



## నేడు బీహార్ సిఎంగా మరోమారు
# నితీశ్ ప్రమాణం

**పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్**

**ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా**

**నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు**

పాట్నా,నవంబర్19 : బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి మిగతా2లో...

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**- ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**



హైదరాబాద్,నవంబర్19: పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల మిగతా2లో...

## పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ



చెన్నై,నవంబర్19 : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో
# గెలుపు

**ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా**

**బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి**

**జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**




హైదరాబాద్,నవంబర్19: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరా మారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని మిగతా2లో...

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**




హైదరాబాద్,నవంబర్19: నాంపల్లి లోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు.

# నేడు బిహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఆం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహర్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్‌ఏఎం 5, ఆర్‌ఎల్‌ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్‌ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# మహిళల హక్కుల బలోపేతానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు.పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధి లో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగ పడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగా ల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్‌ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్‌ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్‌ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్‌ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్‌ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు.

# లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం: బండి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కానీ కొందరు పెడచెవిన పెట్టారని అన్నారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులేనని అన్నారు. కేంద్ర హోంమంత్రి మాటంటే మాటే. మార్చి లోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాంఅని బండి సంజయ్ అన్నారు. ఆ మేరకు నక్సలిజం అంతం అవుతుందన్నారు. వారికి ప్రజల మద్దతు లేదన్నారు.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

## ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నవంబర్19 :** ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్‌అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ – వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ – వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

(మొదటి పేజీ తరువాయి)

పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలం దించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

# బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు. ఈ మ్యాచ్ అడేటప్పుడు బెంగళూరులో ఉన్నామని.. ఆ సమయంలో సత్యసాయిబాబా తన ఫోన్ చేసినట్లు సచిన్ గుర్తు చేసుకున్నారు. తను ఓ పుస్తకం సైతం పంపినట్లు చెప్పారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని.. ఆ ఏడాదిలో ట్రోఫీ కూడా గెలుచుకున్నామన్నారు. అది నాకు గో÷-డలెన్ మూమెంట్ అని సచిన్ చెప్పాడు.

# ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయిబాబా

## ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా

## శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**పుట్టపర్తి,నవంబర్19:** ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి శ్రీ సత్యసాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. ప్రపంచానికి ఆధ్యాత్మికంగా వెలుగులిచ్చిన అరుదైన శక్తి శ్రీ సత్యసాయి బాబా అని పవన్ కళ్యాణ్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో సత్యసాయి జన్మించడం ఎంతో ప్రత్యేకమైన విషయం అన్నారు పవన్ కల్యాణ్.. విదేశాల్లో కూడా సత్యసాయి ప్రభావం అపారంగా ఉంది. ఎన్నో దేశాల్లో అనేక మంది భక్తులను చూసాను. ఆయన చూపిన మానవతా మార్గం ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకువచ్చింది అని అన్నారు. సత్యసాయి బాబా ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాన్యుడికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. జల్ జీవన్ మిషన్‌కు ముందుగానే ఆయనే ఆలోచించారు. నీటి కోసం ఎన్నో ఎడారులు తిరిగిన ప్రజలకు ఆశగా నిలిచారు. అలాంటి సేవా తత్పరత అరుదైనది అని పవన్ పేర్కొన్నారు.సచిన్ టెండూల్కర్, ఐఏఎస్‌లు, శాస్త్రవేత్తలు, ప్రపంచ నాయకులు సహా వేలాది మంది సత్యసాయి సేవా సిద్ధాంతం, ఆధ్యాత్మికత, మానవతా మార్గం ప్రభావంతో మారిపోయారని పవన్ చెప్పారు.సత్యసాయి బోధనలు కాలాతీతం. ప్రేమ, సేవ, దయ?ఇవి ఆయన సందేశం అని గుర్తు చేశారు పవన్ కల్యాణ్? ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం అని ప్రకటించారు.. ఇది కేవలం వేడుక కాదు.. ఒక మహనీయుని భావజాలాన్ని తరువాతి తరాలకు అందించే సంకల్పం‘ అని పవన్ కళ్యాణ్ అన్నారు. మన కంటే ఎక్కువగా శ్రీ సత్యసాయి బాబా గురించి విదేశాలకు తెలుసు అని చెప్పారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**పుట్టపర్తి,నవంబర్19:** సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. ‘నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం‘ అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

# పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు ఖఓ-ఐఎ÷ూంఔ పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

గురువారం,
నవంబర్ 20, 2025



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాచలం నియోజకవర్గం లోని దుమ్ముగూడెం మండలం ములకపాడు, కటాయిగూడెం, ఆర్లగూడెం మరియు కాశీనగరం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. రైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఎమ్మెల్యే రైతే రాజు అన్న నినాదంతో మాట్లాడుతూ, రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు తీసుకొవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తెల్లం సీతమ్మ మరియు మండల అధికారులు, మండల నా యకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు, వీధి కుక్కలు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలి

**- మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు లావుడ్యా సత్యనారాయణ**




చర్చ, కొత్తగూడెం :భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు, బుధవారం సుజాతనగర్ మండలం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు, సుజాతనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రోడ్లు గుంతల మయంగా మారి నందున, ఆ గుంతలకి తక్షణమే మరమ్మతులుచేయాలని, డ్రైనేజీలు శుభ్రపరచాలని , వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని , మంచినీటి సమస్యలను పరిష్కరించాలని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్లు చల్లాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సుజాతనగర్ మండల ఎంపీడీఓ భారతి కి అందించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్దమల్ల నరేందర్, మాజీ సర్పంచులు, సింగభూపాలెం మాజీ సర్పంచ్ బూరుగు ఇస్తారయ్య, లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ బానోత్ లక్ష్మణ్, పార్టీ నాయకులు మాలోత్ భీముడు చెల్లి రవి, మాలోత్ రాందాస్ నాయక్, మాలోత్ కుమార్, మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు

## గ్రంధాలయ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన భరోసా ఇంచార్జ్ ఎస్సై చల్ల అరుణ




చర్చ, కొత్తగూడెం :భద్రాద్రి కోతగూడెం జిల్లాలో గ్రంథాలయ వార్షికోత్సవాల ముగింపు రోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి భరోసా ఇన్‌చార్జ్ ఎస్ఐ చల్ల అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భరోసా బృందం కూడా ఎస్ ఐ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా మాట్లాడిన ఎస్ఐ అరుణ, భరోసా కేంద్రం అందించే సేవలు, విద్యలో గ్రంథాలయాల కీలక పాత్ర, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకుని దానిని సాధించే విధానం, స్వతంత్రంగా నిలబడే జీవిత నిర్మాణం, ఇతరులపై ఆధారపడకుండా స్వావలంబనతో ముందుకు సాగడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా బాలికల సాధికారత (గర్ల్ ఎంపవర్మెంట్) ప్రాధాన్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రంథాలయాల ఇన్‌చార్జ్‌లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అలాగే భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా బీ.ఆర్.ఎస్ పార్టీ




చర్చ:- అశ్వారావుపేట :అశ్వారావుపేట మండల కేంద్రంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఉన్న నిర్మాణాలను జేసీబీల సహాయంతో కూల్చివేసిన ఘటన లోని భాధితులు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. భాధితులకు ప్రత్యామ్నాయం చూపించి మరెక్కడైనా స్థలాన్ని ఏర్పాటు చేసి తర్వాత స్వాదినం చేసుకుని ఉంటే బాగుండేది ఈరోజు కూలి పనులు చేసుకుంటే కాని గడవని కుటుంబాలు ఉన్నాయి వారందరికి అండగా బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి ఘటనలు ఎక్కువ జరుగుతున్నాయని బాధితుల కు న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బీ.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు, పట్టణ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, మందపాటి మోహన్ రెడ్డి, మాజి సర్పంచ్ నారం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి దుస్తులు, పుస్తకాలు అందచేసిన ప్రభుదయాళ్



చర్చ, కొత్తగూడెం:అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థికి కొత్తగూడెం పూర్వపు మండల విద్యాధికారి డాక్టర్ ప్రభుదయాళ్ దుస్తులు, పుస్తకాలు అందచేశారు. బుధవారం పాఠశాలకు వెళ్లిన ప్రభుదయాళ్ ఆ విద్యార్థికి స్వయంగా వీటిని అందచేశారు. పాతకొత్తగూడెంలోగల ఈ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పాక్షిక అనాధలు, వీధి బాలురు విద్యనభ్యసిస్తుంటారు. వీరిలో ఒకరైన దంతెలబోర గ్రామానికి చెందిన విద్యార్థి వట్టె అజయ్‌కు ప్రభుదయాల్ సాయమందించారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని, తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని ఆ విద్యార్థికి హామీ ఇచ్చారు.

## చర్ల మండలంలోని గుంతలు పడ్డ రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి

**- చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ**




చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానెం రామకృష్ణ పిలుపు మేరకు చర్ల మండలం లోని గుంతలు పడ్డ రోడ్ల సమస్యల పై చర్ల ఎంపీడీవో ఆఫీస్ లో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కోకన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో ఈదయ్య కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ విషయంపై ఈదయ్య స్పందించి కలెక్టర్ కు, ఐటిడిఏ పిఓ కు తెలియజేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దొడ్డి తాతరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాలలో ఇసుక లారీల వలన ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి రోడ్లను పట్టించుకోకపోవడం వలన రోడ్లు అన్ని గోతులు గుంటలతో నిండి పోయినవి. గోతులు తప్ప రోడ్డులు కనిపించడం లేదు. ఇంటి నుండి బండిపై బయటకు వెళ్లిన మనిషి ఇంటికి తిరిగి వచ్చే వరకు బయపడుతున్నారు. అనేక మంది యువకులు చనిపోయారు. ఇసుక లారీల వలన రోడ్లు పాడైంది ఒక వంతు, దుమ్ము దూళి తో దగ్గు ఊపిరి తిత్తులు పాడైపోతున్నాయి. ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. చర్ల మండలంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకునే నాథుడే లేడు ఇకనైనా రోడ్డు వేసి ప్రజలకు న్యాయం చేయని ఎడల ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తున్నే ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, గొర్ల రాజబాబు, జోగిరాజు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, తూర్రం రవి కుమార్, గోరింట్ల వెంకటేశ్వరరావు, అంబోజి సతీష్, చందామల్ల వాణి, కారం కన్నారావు, కట్టం కన్నారావు, సంతపూరి సతీష్, కనుకు వీరభద్రం, వంకాయల కృష్ణ, పవన్ సాంబశివరావు, చెన్నుమల్ల వంశి, ఎడ్ల రాందాసు, కుక్కడప్పు సాయి, కనితి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అండగా, రైతుల పక్షాన, రైతుల సమస్యల పట్ల కోట్లాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే

**- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**




చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆధ్వర్యంలో బుధవారం జూలూరుపాడు మండల కేంద్రంలో పత్తి కొనుగోలు మార్కెట్ కేంద్రాన్ని పరిశీలించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.పత్తి రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్షతను నిరసిస్తూ, అకాల వర్షాల కారణంగా ఇప్పటికే దిగుబడి రాక అతలాకుతలమవుతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునే ఆలోచనలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేదు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పత్తిని అన్ని మార్కెట్లో తేమ శాతం తో సంబంధం లేకుండా, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రంలో రైతులను అన్ని రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో యదలపల్లి వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, సొసైటీ డైరెక్టర్లు లకావత్ హేమ్లా, రెడ్డిబోయిన రాము, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు వాంకుడోత్ వెంకన్న, బానోతు శంకర్, మద్దిశెట్టి ప్రకాశ్, మాసినేన్ని శేషయ్య, వడ్డే సత్యనారాయణ, బానోత్ హరిలాల్, ఇల్లంగి తిరుపతి, మంద పుల్లయ్య, బోడా భోజ్య మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నిర్మాణాలు కూల్చివేత అమానుషం. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

- తహసీల్దార్ పై అగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి





చర్చ:- అశ్వారావుపేట :అశ్వారావుపేట మండల కేంద్రంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఉన్న పేద ప్రజల నిర్మాణాలను అధికారులు జేసీబీల సహాయంతో కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించి ఘటనలోని భాధితులను కలిసి వివరాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీసం బాధితులు నిర్మించుకున్న ఇంటి నుండి వారి సమానులు కూడా బయటకు తెచ్చుకునే అవకాశం ఇవ్వకుండా అర్ధరాత్రి ఇండ్లను కూల్చివేయడం చాలా బాధాకరమైన విషయం. ఎక్కడో హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో అక్కడ కూలుస్తుంటే ఇక్కడ ఎవ్వరికోసం కూలుస్తున్నారు అని మండిపడ్డారు. అనంతరం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టిన భాధితుల వద్దకు చేరుకుని వారికి మద్దతు తెలిపారు. స్థానిక తహసీల్దార్ రామకృష్ణ తో ఫోన్ మాట్లాడిన తాటి పేద ప్రజలు నిర్మించుకున్న గృహాలను ఎందుకు తొలగించారు వేరే ఎక్కడ కూడా ప్రభుత్వ భూములు లేవా అస్సలు వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రికిరాత్రే జేసీబీలతో తొలగించాల్సిన అంత అత్యవసరం ఎందుకు వచ్చింది అని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు వెంట అశ్వారావుపేట బీ.ఆర్.ఎస్ నాయకులు అంకత మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ నీరు కు దారేది

- **ఏడాది గా గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు తప్పని ఇబ్బందులు**
- **అధికారుల నిర్లక్ష్యంతో ఆసుపత్రి ప్రాంగణంలో డయాలసిస్ నీరు నిల్వ**




చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి ఆస్పత్రి ప్రాంగణంలో డయాలసిస్ రోగులకు వినియోగించే మిషనరీ నుంచి వెలుపడే వృదా నీరు 24 గంటలకు.24/7 రోజుకి ఒక్కో డయాలసిస్ మిషన్ నుంచి 50. నుంచి 60. లీటర్లు ఫ్లూయిడ్ ఇంజక్షన్ వినియోగించడం ద్వారా డయాలసిస్ రోగుల శరీరం నుంచి తీసిన నీరు, మిషన్ నుంచి వెలుపడే నీరు ఆసుపత్రి ప్రాంగణంలో చేరి ఆస్పత్రి ప్రాంగణం చెరువులు తలపించే లాగా నీరు నిల్వ ఉండటంతో ఆస్పత్రి డయాలసిస్ కేంద్రానికి పక్కనే ఉన్న మాత శిశు సంరక్షణ కేంద్రం పరిసర ప్రాంతాలలోకి నీరు ప్రవేశించి మాత శిశు సంరక్షణ ఆసుపత్రి ప్రాంగణం నీరు నిలవడంతో ఆ ప్రాంతమంతా పాకుడు పట్టి గర్భిణీలు ,బాలింతలు చిన్నారులు ఆసుపత్రి ప్రాంగణంలోకి వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డయాలసిస్ మిషనరీ నుంచి వెలుబడిన నీటిని ప్రత్యేకమైన ట్యాంక్ నిర్మాణం చేపట్టి చేపట్టి డయాలసిస్ మిషనరీ ద్వారా వచ్చిన ఇంజక్షన్, ఫ్లూయిడ్, లిక్విడ్ వృధా నీటికి ప్రత్యేకమైన ట్యాంక్ నిర్మాణం ఏర్పాటు చేయకపోవడంతో ఆస్పత్రి ప్రాంగణంలో చెరువును తలపించే లాగా నీరు నిల్వ ఉంటుందని రోగులు సందర్శికులు ఆరోపిస్తున్నారు. పాత ఆస్పత్రి ప్రాంగణానికి ఆనుకొని ఉన్న వంద పడకల ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఓపెన్ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటంతో విపరీతమైన దోమలు, ఈగలు చేరటం తో పాటు మాతా శిశు




సంరక్షణ కేంద్రంలో ఉండే చిన్నారులను ఉదయం 8 గంటల లోపు సూర్యుడు వేడిమికి చిన్నారులను అదే ప్రాంతంలోకి ఆరు బయటికి తీసుకురావడంతో చిన్నారుల, ఆస్పత్రిలో గర్భిణీలు బాలింతలు ఆసుపత్రి రోగులు సిబ్బంది రోగాల పాలవుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి,గత ఏడాది నుంచి సత్తుపల్లి ప్రాంతంలో డయాలసిస్ రోగులు రోజురోజుకి పెరగటంతో డయాలసిస్ మిషన్ లు రోగులకు డయాలసిస్ సేవలు అందించేందుకు 24 గంటలు ఐదు మిషన్లు రన్ అవటంతో రోజుకి సూమారు 20 నుంచి 25 మంది రోగులకు డయాలసిస్ జరుగుతుందని. దీంతో ఒక్కొక్క మిషన్ నుంచి 50 లీటర్ల నుంచి 60 లీటర్ల మిషనరీ లో ఉన్న ఇంజక్షన్, ఫ్లూయిడ్, లిక్విడ్ మందులు కలిపిన వృధా నీరు ఆస్పత్రి ప్రాంగణంలో ప్రత్యేకమైన ట్యాంక్ ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నప్పటికీ డయాలసిస్ ద్వారా వచ్చిన నీటిని ఆసుపత్రి ఆరుబయట నిల్వ ఉంచడం ఏంటని పలువురు ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది నుంచి డయాలసిస్ నీరు ఆసుపత్రి ప్రాంగణంలో నిల్వ ఉండటంతో గర్భిణీలు బాలింతలు, చిన్నారులతో పాటు ఆసుపత్రికి విచ్చేసిన రోగులు రోగాల పాలవుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్యాధి కారులు ఆస్పత్రి ప్రాంగణాన్ని సందర్శించి డయాలసిస్ కేంద్రం నుంచి వెలుబడిన వృధా నీటికి ప్రత్యేకమైన ట్యాంక్ నిర్మాణం ను ఏర్పాటు చేయటంతో పాటు ఆసుపత్రి ప్రాంగణంలో నీరు నిల్వ కుండా చూడాలని ఆసుపత్రి రోగులతో పాటు డయాలసిస్ రోగులు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు..

## పర్సనాలిటీ అంటే... మంచి పర్సనాలిటీ కోసం

పర్సనాలిటీ అనే పదాన్ని అందరూ అంతటా వాడుతుంటారు. వ్యక్తిని, వారి బాహ్య స్వరూపాన్ని, ఆకారాన్ని, చూస్తూ మంచి పర్సనాలిటీ అంటుంటారు. పరసనాలిటీనే మూర్తిమత్వం అంటారు. పర్సనాలిటీ అనే పదం "పర్సోనా" అనే లాటిన్ పదమునకు మూలంగా చెప్పవచ్చు. పర్సోనా అంటే ముసుగు అని అర్థం. వ్యక్తి బహిర్గతంగా కనిపించేది ఒకటైతే, అంతర్గతంగా కనిపించేవి మరికొన్ని, ఈ అంతర్గత లక్షణాంశాలే మూర్తి మత్వాన్ని అసలుగా సూచిస్తాయి. మూర్తిమత్వం అంటే కేవలం బాహ్య శరీరపరమైనది కాదు. అలాగే ప్రవర్తనా కాదు. మూర్తిమత్వమంటే వ్యక్తి యొక్క శారీరక పెరుగుదలతో పాటు, మానసిక, భావోద్వేగాల సామాజిక ఆధ్యాత్మిక రంగాలలో వికాసంతో, విలువలతో, నైతికతతో కలిసివుండే సమ్మేళనాత్మక విశిష్టత. ఈ అంశాలతో ముడివడి ఉంటేనే గొప్ప మూర్తి మత్వం అంటారు.సాధారణంగా వ్యక్తి బహిర్గతంగా కనిపించే రూపం, మాటతీరు ముఖకవళికలు, హావభావాలు, ప్రవర్తన, స్పంది ంచే రీతులు ఇవన్నీ మూర్తిమత్వాన్ని బహిర్గతం చేస్తుంటాయి. అయితే తాత్విక దృష్టిలో... నిర్మలంగా, ప్రశాంతంగా, నిబ్బరంగా ఉండటం, ఆత్మసాక్షాత్కారముతో, ఆత్మ ప్రభోదా నుసారం సమయ స్ఫూర్తితో, హుందాగ, విజ్ఞతతో ప్రవర్తించడం అనేవి అసలు మూర్తి మత్వ లక్షణాలను ప్రతిబింబిస్తాయి. అలాగే వ్యక్తి సరైన నిఖార్సైన సామాజిక సామ ర్థ్యాలను కలిగి వుంటూ వాటిని అనుసరించి జీవించడం ప్రవర్తించడం మరింతగ శోభిస్తూ ప్రతిబిం బిస్తాయి. క్లుప్తంగా ఒక వాక్యంలో చెప్పాలంటే– సత్వ, రజో, తమో గుణముల కలయికగా చెప్పవచ్చు. అంటే వ్యక్తి యొక్క విలక్షణమైన ప్రవర్తనా శైలి, నిర్ణయాత్మక ఆలోచన విధానాలు అతని మానసిక భౌతిక వ్యవస్థల గతిశీలక వ్యవస్థాపనమే మూర్తిమత్వంగా చెప్పవచ్చు. నిర్ణయాలు మరియు ఆలోచనలతో కూడిన ప్రవ ర్తన అనేది ముఖ్యం. శారీరక బాహ్య సౌంద ర్యం కంటే హృదయ, అంతర్గత సౌందర్యం ము ఖ్యం. మూర్తిమత్వంలో ముఖ్యమైనది శీలం. శీలమంటే నైతిక విలువలతో ముడివడి ఉండే లక్షణాంశం. వ్యక్తి నైతికతే అతని శీలాన్ని ప్రతిబింబిస్తూ మూర్తిమత్వ లక్షణాలను బహిర్గత పరుస్తాయి. నమ్రత, కలుపుగోలుతనం, సత్ప్ర వర్తన, రుజుపవర్తన మొదలైనవి విశిష్ట లక్షణా లుగా ఉంటాయి. ఇంకా భారతీయ తాత్వి కులు మూర్తిమత్వాన్ని కేవలం శారీరక మానసిక శక్తులే కాదు ఆత్మను కూడా పరిగణనలోకి తీసు కోవా లన్నారు. మూర్తిమత్వంలో పంచకోశాలు భాగాల న్నారు.సాధారణంగా మనం బయటకు కనిపించే విధానం అంటే వస్త్రధారణ, మాటతీరు, అలవాట్లు, హావభావాలు, ఆరోగ్యం, నడవడి, పనితీరు, నైపుణ్యాలు, శారీరక మా నసిక స్థితిగతులు మూర్తిమత్వ లక్షణాలను బహిర్గతం చేస్తుంటాయి. చక్కని శరీర ఆకృతితో, భావోద్వేగాలను అదుపులో ఉంచు కుంటూ విధుల నిర్వహణలో ప్రజ్ఞతో కూడిన ప్రవర్తన, సత్ప్రవర్తన, సర్దుబాటుతత్వం, నైతికత, స్థిరచిత్త ప్రవృత్తి సమయస్ఫూర్తి ముఖ్య ంగా సత్యనిష్టత లనేవి మూర్తిమత్వాన్ని మరిం తగా ప్రతిబింబిస్తాయి.అందుకే, కుటుంబం, విద్యాలయాలు, దేవాలయాలు, చక్కని మూర్తి మత్వ లక్షణాలను పెంపొందించేలా చిత్తశుద్ధితో నిర్వహించబడాలి. వ్యక్తి చిన్న ప్రాయంలోనే అతని మూర్తిమత్వం అతి త్వరితంగా కుటు బంలోనే రూపుదిద్దు కుంటుంది. చిన్నారుల మూర్తిమత్వ నిర్మాణంలో కుటుంబ వ్యవస్థ, స్థితిగతులు, పరిస్థితులు, కీలకంగా ఉంటాయి. ఆయా విషయాలలో మూర్తిమత్వాన్ని రూపొం దించడంలో కుటుంబ ప్రభావం ఘనంగా ఉంటుంది. అందుకే కుటుంబ పరిపాలన, నిర్వహణ క్రమంగా ఉంటూ సవ్యంగా, సక్రమ ంగా, పద్ధతిగా నిర్వహించబడాలి. ఈ విషయంలో తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత. ఎందుకంటే, తల్లిదండ్రులే ముఖ్యంగా తల్లే మొదటి ఉపాధ్యాయులు. కనుక తల్లిదండ్రులు మాదిరిగా వుంటూ సరైన మార్గదర్శకం చేస్తూ పిల్లల్ని పెంచి పోషించాలి. తల్లిదండ్రుల ప్రవర్తనా విధానాల ప్రభావం పిల్లల మూర్తి మత్వ వికాసం మీద ప్రభావాన్ని చూపిసు ంటాయి. కనుక మొదట తల్లిదండ్రులు మాదిరి జీవితాలను, జీవన విధానాలను విధిగా కలిగి ఉంటూ వాటినే పిల్లలు అనుకరించేలా కృషి చేయాలి. కుటుంబం తర్వాత, గృహం, విద్యాల యాలు, దేవాలయాలు, సమయస్కుల బృందం, సమాజం మూర్తిమత్వ లక్షణాల పెంపుదలలో కీలకంగా ఉంటాయి. తల్లి ఒడి మొదటి బడిగా, తల్లి నడక నేర్పిస్తే గురువు నడతను నేర్పించాలి. చదువుతోపాటు విధిగా సంస్కారం నేర్పిస్తే పిల్లలు ఉత్తమ మూర్తిమత్వ లక్షణాలను ఆపాదించుకుంటారు. పిల్లలు చిన్ననాటి నుంచే ఉత్తమ మూర్తిమత్వ లక్షణాలను కలిగివుండేలా కృషి చేస్తే ఖచ్చితంగా వారు ప్రయోజ కులవు తుంటారు. ఉత్తములుగా సమాజంలో ప్రత్యేక తను కలిగి ఉంటారు. ఇక ఇప్పుడు ఉత్తముల లక్షణాలను గూర్చి తెలుసుకుంటే.

1) ఉత్తములు ఏలాంటి అక్రమాలు, అన్యాయాలు, నైతికతలను చేయకుండా సక్రమంగా జీవించే ప్రయత్నం చేస్తారు.

2) నిజాయితీ విలువలతో ధైర్యంగా, నిబ్బరంగా ఉంటూ, ధైర్యం చేసిన వారిని ధైర్య పరుస్తూ భరోసా కలిగిస్తూ వారికి ఆసరాగ ఉంటారు.

3) బలహీనులను గుర్తిస్తూ సానుభూతితో వారికి తమ చేతనైనంత సహాయం చేసే ప్రయత్నం చేస్తారు.

4) శాంత స్వభావులుగా, ఓపికతో విజ్ఞతతో ప్రవర్తిస్తుంటారు.

5) ఎవరికి కీడు మరియు చెడు చేయక, తమకు కీడు చేసిన వారిని సైతం పెద్ద మనస్సుతో క్షమిస్తుంటారు.

6) అన్నివేళలా తమకూ మరియు అందరికీ మేలు కలిగించే వాటినే అనుసరిస్తారు.

7) సుఖ:లోనూ దుఖ:లోనూ ఒకేరీతుల్లో ప్రవర్తిస్తూ, తగ్గింపు తత్వాన్ని కలిగి వుంటారు.

8) కృతజ్ఞతా భావాలను విడనాడరు. హుందగా ప్రవర్తిస్తుంటారు.

9) చెడుకు ఏ రీతుల్లో తావివ్వక, నైతిక విలువలతో క్రమశిక్షణ విధానాలను కలిగి ఉంటారు.

10) ఆత్మ ప్రబోధానుసారం ప్రవర్తిస్తూ గొప్ప ఆత్మను కలిగి వుంటారు.

ఈలాంటి ఉత్తమోత్తమ లక్షణాలను కలిగి ఉంటారు. వారు మహానుభావులుగా మహాత్ము లుగా సమాజంలో తమ ప్రత్యేకతను కలిగి వుంటారు. ఇదే చక్కని మూర్తిమత్వాన్ని ప్రతిబిం బిస్తుంది. బయట, లోపల ఎక్కడైనా ఒకే రీతుల్లో సరైన ప్రవర్తనా విధానాలను కలిగి వుంటూ తమ ప్రత్యేకతను చాటుతుంటారు. ఖచ్చితంగా ఈలాంటి వారే ఉత్తమోత్తములు. ఈలాంటి వారి కోసమే ఈ సృష్టి, ప్రకృతి పరితపించేది. ఈ సంపూర్ణ మూర్తిమత్వ లక్షణాశాలు గల వారే మహాత్ములు. ఆ కోవకు చెందిన వారి కందరికీ నా హృదయపూర్వక వందనములు.



డాక్టర్ ప్రభు దయాల్ కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, ఐటీడీఏ
భద్రాచలం మాజీ సెనెట్ సభ్యుడు,
కాకతీయ విశ్వవి ద్యాలయం
జీవిత సభ్యుడు,, ఐ ఏ టి ఈ.

## కోటి మహిళలకు కోటి చీరలు
## రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పండగ వాతావరణం

- పారదర్శకతతో ఇందిరమ్మ చీరల పంపిణీ కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రితో జిల్లా కలెక్టర్ల సమీక్షా సమావేశం





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, గౌరవం మరియు ఆర్థిక స్వావలంబనను బలపరచడంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్ ఈ రోజు జరిగింది. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలకు కోటి చీరల పంపిణీని ప్రారంభించిందని తెలిపి, ఈ కార్యక్రమం తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించాలని, మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చీరల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక పురోగతికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, యూనిఫారమ్ కుట్టే బాధ్యతలు, ఇందిరా మహిళా శక్తి బజార్, అమెజాన్‌తో ఒప్పందాలు జరుగుతున్నాయని మహిళలు తయారు చేసే వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సెర్ప్ అధనపు డి ఆర్ డి ఓ నీలేష్,డి పి ఓ అనూష, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశ మందిరంలో మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి ప్రసారాన్ని వీక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో, సమగ్రమైన ప్రణాళికతో అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హత గల మహిళకు చీర అందేలా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పంపిణీ ప్రక్రియను నిష్పాక్షికంగా అమలు చేయాలని, ఎలాంటి తప్పిదాలు, ఆలస్యాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో బౌతిక ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, రశీదుల యాజమాన్యం పూర్తిగా పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలతో సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారుఅనంతరం 'జల్ సంచయ్ జన్ భాగీదారీ' కార్యక్ర ంలో జిల్లా సాధించిన జాతీయ అవార్డు సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలను మహిళ సంఘ సభ్యులు సత్కరించారు.

## చింతగుప్ప గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , ఐటీడీఏ పీవో శ్రీ బి రాహుల్ ఐఏఎస్





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం, బోధనెల్లి పంచాయతీలోని చింతగుప్ప గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో శ్రీ బి రాహుల్ ఐఏఎస్ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం – ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (టీ డబ్ల్యు ) నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ మారుమూల గిరిజనుల ప్రాంతంలో ఎమ్మెల్యే, ఐటిడిఏ పి ఓ నిధుల నుంచి 14 లక్షల రూపాయలతో ప్రాథమిక పాఠశాల నిర్మించడం జరిగింది. గిరిజన ప్రాంత బిడ్డలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సంకల్పంతో చింతగుప్ప గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులతో పాటు కలిసి ఎమ్మెల్యే , ఐటీడీఏ పీవో భోజనం



చేశారు. విద్యార్థులు క్రీడల పట్ల అవగాహన మరియు ఆసక్తితో ముందు ఉండాలనే ఉద్దేశంతో క్యారంబోర్డు, చెస్ బోర్డును, వాలీబాల్, ఫుట్బాల్ ను అందజేశారు. అనంతరం మారుమూల ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసినందుకు గాను గ్రామస్తులు మరియు పరిసర ప్రాంత ప్రజలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో శ్రీ బి రాహుల్ లను శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నాయకత్వంలో కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్చ పాల్వంచ :** భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ, దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కొత్వాల ఆధ్వర్యంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాల్వంచ దమ్మపేట సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గరీబీ హటావో, బ్యాంకుల జాతీయం, రాజభరణాల రద్దు, 20 సూత్రాలు వంటి విప్లవాత్మక నిర్ణయాలతోలి దేశ ప్రగతి కోసం పాటుపడిన ఇందిరమ్మ చిరస్మరణీయురాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ యర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు జలీల్, కాంగ్రెస్ నాయకులు వ ఃహీపతి రామలింగం, కాల్వ భాస్కర రావు, ఆచార్యులు, పైడిపల్లి మహేష్, చెన్నూరి రాము, కాపర్తి వెంకటాచారి, వెంకటేశ్వర్లు దారా చిరంజీవి, గంగిరెడ్డి భువన సుందరరెడ్డి, డిష్ నాగేశ్వంరావు, బాలు నాయక్, మల్లిఖార్జున్, బాశెట్టి సాంబయ్య, గద్దర్ బాషా, కటుకూరి శేఖర్ బాబు, భూక్యా గిరి ప్రసాద్, రత్నం, పరుపర్తి వెంకటేశ్వర్లు, అగ్నిమండలం భాస్కర్, మందా మురళి, రఫీ, అలవాల నాగేశ్వరరావు, దాసరి యాకయ్య, భవాని ప్రసాద్, సక్రు, జగదీష్, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**చర్చ:– అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీ ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు 70% పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సం.లు దాటినా



వాటిని పట్టించుకోవడం లేదని వెంటనే ఆ పనులను పూర్తి చెయ్యాలని మరియు చేసిన వాటికి బిల్లులు మంజూరు చెయ్యాలని అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రతి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధిజారులకు వినతి పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమం లో అన్ని మండలాల బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిశు మందిర్ లో కార్తీకదీప ఉత్సవ వేడుకలు





**చర్చ, కొత్తగూడెం:** జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాంగణములో కార్తీక మాస దీపోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని కార్తీకదీపాలతో అలంకరించిన ఆచార్య బృందం కార్తీక మాస విశిష్టతను విద్యార్థులకు తెలియ జేశారు. క్రియేటివిటిలో భాగంగా పాఠశాల పిల్లలతో గోధుమ బియ్యపు పిండితో దీపపు ప్రతిమలను చేసి వాటితో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వ్యక్తి కార్తీకదీప వెలుగువలే, ఇతరులకు వెలుగును చూపుతూ సాగే పర్వదినంగా విద్యార్థులకు సూచించారు. ప్రతివ్యక్తి భారతీయ సంస్కృతి సాంప్రదా యాలను పాటించి ముందుకు సాగాలని వారు హితవు పలికారు. ప్రతి పౌరుడు పౌర విధులను పాటించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని జాతీయ పతాకాన్ని ,జాతీయ గీతాన్ని గౌరవించాలని ,జాతియోధ్య లక్ష్యసాధనకు కృషి చేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను కాపాడాలని, ప్రాణాకోటి పట్ల దయ కలిగి ఉండాలని, తదితర భారత రాజ్యాంగంలోని పౌర విధులను ఈ సందర్భంగా పిల్లలకు గుర్తు చేశారు. ప్రతి పర్వదినానికి ఒక రకమైన కథనాలు ఉన్నాయని ఆచార్యులు విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండి, దేశం నాకేమిస్తుంది అనేది కాకుండా దేశానికి నేనేమి ఇస్తాను అనే దానిపై దృష్టి సారించాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు స్రవంతి, ఆచార్యులు రజిని, కల్పన, గణిత విభాగ కల్పన, సాహిత్య, పద్మ, ఆఫ్రిన్, మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** లయన్స్ క్లబ్ అఫ్ కొత్తగూడెం మిలీనియం అధ్యర్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 70 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేసినారు. కార్యక్రమానికి ముందు భద్రాచలం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్యతో కలిసి క్లబ్ సభ్యులు మొక్కను నాటారు. అనంతరం రక్తదానం విశిష్టత గురించి వక్తలు వివరించారు. ప్రిన్సిపాల్ ఎ.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్, భద్రాచలం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, క్లబ్ ప్రెసిడెంట్ బొక్క శ్రీనివాస్, ట్రెజరర్ పగడాల నగేష్, డిస్ట్రిక్ జాయింట్ ట్రజరర్ పితాని సత్యనారాయణ, డిస్టిక్ చైర్ పర్సన్స్ జేబీ మోహన్, గబ్బట రాజయ్య, గబ్బట విజయలక్ష్మి, మండల రాజేశ్వర్ రావు, అధ్యాపకులు కె శోభనబాబు, ఐటీఐ స్టాఫ్, ఏఐటీ స్టాఫ్, హాస్పిటల్ సూపరింటెండెంట్ మంజుల, ఫార్మాసిస్టు విజయలక్ష్మి, కోటేశ్వరరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

గురువారం, నవంబర్ 20, 2025



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



చర్చబ్యూరో, ఖమ్మం:ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యసాయం పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పంపిణీ చేశారు. బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్‌లోగల క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 125 మంది లబ్దిదారులకు చెక్కులను అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో 125 మంది లబ్ధిదారులకు రూ.40 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లుచెప్పారు. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని, అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ఓసిలు మంజూరు చేసామని చెప్పారు. అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ది కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్ల కురుమలకు నగదు బదిలీ చేసి న్యాయం చేయాలి

- డిసెంబర్ 7న జరిగే జీఎంపీస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు



చర్చబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం: గొర్రెల రెండో విడత పంపిణీలో గొల్ల కురుమలకు రూ.2 లక్షల నగదు బదిలీ అమలు చేసి గొర్రెలు, మేకల పెంపకందారులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పోరాటాలు తప్పవని గొర్రెలు, మేకల పెంపకం దారులు సంఘం జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశం పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్ మల్లెబోయిన లింగన్న అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి లో జరిగిన బిసి డిక్లరేషన్‌లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేయకుండా డీడీలు కట్టించుకుని మోసం చేసింధని, తాము అధికారంలోకి వస్తే గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ అమలు చేస్తామని ప్రకటించి మేనిఫెస్టోలో పెట్టిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గొర్రెల పంపిణీ కోసం కట్టిన డిడిలను వాపస్ చేసిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుజాతనగర్ మండలంలో డిసెంబర్ 7వ తేదీన జరిగే గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కొండబోయిన వెంకటేశ్వర్లు,
జిల్లా సహాయ కార్యదర్శి మంచాల సారయ్య, కూమరికుంట్ల సాంబశివరావు, బొల్లి సత్యనారాయణ, లిక్కి నర్సింహారావు, జంగలి వెంకటరత్నం, బట్టా రామారావు, శంకర్, గౌరి మల్లయ్య, నూకల సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



చర్చ, అశ్వారావుపేట: ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు 1980 లో 4వసారి ప్రధాన మంత్రిగా పని చేశారన్నారు. ఆమె భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె అని వివరించారు. నెహ్రూ మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన మంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేయడం జరిగిందన్నారు. 1964 సంవత్సరంలో తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికవ్వవడమే కాకుండా ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళను ప్రాణాపాయ స్థితినుండి
## కాపాడిన పెనుబల్లి 108 సిబ్బంది



చర్చ, సత్తుపల్లి:తల్లాడ మండలం అన్నారుగూడెం ఎస్సీ కాలనీ కి చెందిన మహిళ కొత్తపల్లి నాగరత్నం ( 60) ను మంగళవారం రాత్రి అపరస్మరక ఉండటం చూసిన కుటుంబీకులు కంగారు పడి 108 కి కాల్ చేయగా ఘటన స్థలానికి సమయానికి చేరుకున్న సిబ్బంది ఆమె పరిస్థితిని గమనించి గ్లూకోజ్ స్థాయి తగ్గింది అని గుర్తించి అంబులెన్స్ డాక్టర్. మౌనిక మేడం సలహా మేరకు మహిళకు ప్రథమ చికిత్స చేయడం ద్వారా మహిళ సాధారణ స్థితికి వచ్చింది మహిళ ప్రాణులు కాపాడిన 108 సిబ్బంది, ఈ యం టీ, మాతెపోగు. రామకృష్ణ, పైలెట్. వేణు నీ ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్, ప్రోగ్రాం ఎక్జిటివ్ దుర్గాప్రసాదూ, గారు కుటుంబీకులు అభినందించారు.

## వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా పరిశుభ్రతపై అవగాహన





చర్చ:- హుస్నాబాద్ :వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు పురపాలక కమిషనర్ టి. మల్లికార్జున్ ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ సమీపంలోని పబ్లిక్ టాయిలెట్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమిషనర్ పట్టణ ప్రజలందరూ బహిరంగ మలమూత్ర విసర్జనకు దూరంగా ఉండి, మరుగుదొడ్లను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు బయటకు వచ్చినప్పుడు పబ్లిక్ టాయిలెట్లను వాడుకోవాలని సూచిస్తూ, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచుకోవడం అవసరం అని చెప్పారు. హుస్నాబాద్ పట్టణంలో (మల వ్యర్థ శుద్ధికరణ కేంద్రము) అందుబాటులో ఉందని, ఈ సౌకర్యాన్ని సక్రమంగా వినియోగించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి హుస్నాబాద్‌ను స్వచ్ఛతలో ముందంజలో నిలిపేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, పబ్లిక్ టాయిలెట్ కేర్ టేకర్ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్‌కు ఘన స్వాగతం

- జూలూరుపాడు నుంచి కొత్తగూడెం వరకు ద్విచక్రవాహన ర్యాలీ
- బంజారా సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకే పాటుపడుతున్నాం
- జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్





చర్చ, కొత్తగూడెం:విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి జిల్లాకు వచ్చిన బంజార సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్‌కు జేఏసీ వైస్ చైర్మన్ వీరునాయక్ ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోకి ప్రవేశించే జూలూరుపాడు మండలం వద్ద నాయకులు, కార్యకర్తలు కలిసి శంకర్‌నాయక్‌కు పూలదండలు వేసి స్వాగతం పలికిన అనంతరం అక్కడి నుంచి సుజాతనగర్ మీదుగా కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్ వరకు భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి శంకర్‌నాయక్ పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు జేఏసీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది గిరిజనుల ఆరాధ్య దైవం అయినా శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే జాతర నిర్వహణ కోసం అవసరమైన స్థలం, నిధుల గురించి మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి విన్నవించడం జరిగిందన్నారు. బంజారా యువకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బంజారా నాయకులు జేఏసీలో భాగస్వాములుగా ఉండాలనే ఆకాంక్షతో ప్రతి ఒక్కరికి స్థానం కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వైస్ చైర్మన్ డాక్టర్ వీరు నాయక్ మాట్లాడుతూ రష్యా దేశంలో వైద్య విద్యార్థులకు పలు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు వివిధ అంశాలపై రీసర్చ్‌ను డాక్టర్ శంకర్ నాయక్ విజయవంతంగా పూర్తి చేసి ఇండియాకు తిరిగి వచ్చారన్నారు. ఆయన ఇదే విధంగా వైద్యరంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాలని కోరారు. అటు వైద్యరంగంతోపాటు ఇటు బంజరాల అభివృద్ధికి డాక్టర్ శంకర్‌నాయక్ చేస్తున్న కృషి ఎనలేదిరీదని కొనియాడారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేఏసీ కో కన్వినర్లుగా నియమించబడిన జూలూరుపాడు మండలానికి చెందిన కొమ్ముగూడెం గ్రామ నివాసి బానోత్ కిషన్ నాయక్, మాచినపేట గ్రామ నివాసి లకావత్ నాగేశ్వరావు, లక్ష్మిదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామ నివాసి మోహన్ నాయక్‌లకు నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గోబ్రియ నాయక్, చందర్ నాయక్, లాల్ సింగ్ నాయక్, కేశవ్ నాయక్, జయరాం చౌహన్, కాన్షిరాం నాయక్, మోహన్ నాయక్, రమేష్ నాయక్, భరత్ నాయక్, శివ నాయక్, హనుమంతు నాయక్, కిషన్ లాల్ నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనగాం గ్రామంలో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



హుస్నాబాద్:అక్కన్నపేట మండలం జనగాం గ్రామంలో ఈనెల 28వ తేదీ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్న గీతన్నల రణభేరి బహిరంగ సభ పోస్టర్‌ను ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడిచినా గీతా కార్మికుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచెట్టు నుండి పడిపోయి మృతిచెందిన గీతా కార్మికుల కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం నుంచి 30 కోట్ల రూపాయల ఎక్స్‌గ్రేషియా బకాయిలు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గీతా కార్మికుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని గుర్తుచేశారు. అలాగే బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి సభలో స్పష్టంగా ప్రకటించినప్పటికీ అమలు కనిపించలేదని విమర్శించారు. పెన్షన్ల విషయంలో కూడా కొత్త పెన్షన్లు జాడలేదని, పాత పెన్షన్‌ను 2000 నుండి 4000కు పెంచుతామని చెప్పి మాట తప్పారని నాయకులు మండిపడ్డారు. గీతా కార్మికులకు రక్షణ కోసం అవసరమైన సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ సమస్యలను పట్టించుకోకపోవడం వలన గీతా కార్మికుల ఆవేదనను వ్యక్తం చేస్తూ సూర్యాపేటలో రమణ అధ్యక్షతన "గీతన్నల రణభేరి" సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ శ్రీనివాస్, జనగాం గౌడ సంఘం అధ్యక్షులు పూదరి బిక్షపత, పూదరి పెద్దన్న, పూదరి కనకయ్య, పూదరి రవీందర్, పూదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గీతా కార్మికుల హక్కుల సాధన కోసం సభలో పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని బలపరచాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సింగరేణి భవన్ ముట్టడించిన తెలంగాణ జాగృతి కవితక్క ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి, కరీంనగర్



చర్చ :- కరీంనగర్ :కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే వాటిని మర్చిపోయింది ముఖ్యంగా సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని, అలియాస్ కార్మికులకి అవకాశం ఇవ్వాలని, సొంతంటి పథకం కచ్చితంగా అమలు చేయాలని, ఐటీ నిహాయింపు ఇవ్వాలని ఈరోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క సింగరేణి కార్మికుల పక్షాన పోరాటానికి సిద్ధపడి ఈరోజు సింగరేణి భవన్ ముట్టడించింది.కానీ ప్రభుత్వం పోలిసులను ఆడం పెట్టుకోని ప్రజాస్వామ్య పద్దతిలో ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడం కోసం కవితక్క సింగరేణి కార్మికులను కలుపుకుని సింగరేణి భవన్ ను ముట్టడి చేస్తే అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసింది ఈ ప్రభుత్వం.జిల్లాలలో నిన్న రాత్రి నుండే సింగరేణి ఏరియాలలో వందల సంఖ్యలో జాగృతి మరియు కార్మిక సంఘాల నాయకులను పోలిసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇబ్బందులను వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా జాగృతి, మరియు నాయకులను అరెస్టు చేయడం అంటేనే వారి పిరికి తనానికి నిదర్శనం. ప్రభుత్వం జాగృతి నాయకులను అరెస్టు చేసిన చేసినంత మాత్రాన ఈ పోరాటం ఆగుతుంది అనుకుంటే ప్రభుత్వ యొక్క మూర?త్వామే అవుతుంది.కవితక్క అరెస్ట్ లకు భయపడే నాయకురాలు కాదు. కార్మికులకు న్యాయం జరిగే వరకు కవితక్క ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి

- ఆడబిడ్డ లకు సారె గా..
- ఇందిరమ్మ చీర
- రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి



చర్చ :- కరీంనగర్ :ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన..సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా..ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారుమహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారుమహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారుఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారుపూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారుమార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా శక్తి కి నిదర్శనమని తెలిపారు. ఇందిరమ్మ పేరుతో రాష్ట్రం లోని మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చేపట్టారని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగడానికి మహిళలకు ఆకాశం రంగును సూచించే విధంగా నీలం రంగు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## చుంచుపల్లిలో రోడ్లు, తాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ పోరు: ఎంపీడీఓకు వినతిపత్రం





**చర్చ : చుంచుపల్లి , కొత్తగూడెం :** గుంతల రోడ్లు, పారిశుద్ధ్యంపై డిజిటల్ క్యాంపెయిన్ చేసినా స్పందన కరువుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలంలో తీవ్రంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు (19-11-2025) ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించి, వినతిపత్రం సమర్పించారు.జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసన సభ్యులు శ్రీ రేగా కంతారావు గారి పిలుపు మేరకు మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య మరియు ముత్యాల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు.ప్రభుత్వంలో కదలిక కరువు మండలంలో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయని, గతంలో ఈ సమస్యలపై పలుమార్లు డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించినా కూడా ప్రభుత్వంలో ఎటువంటి కదలిక రాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా, మండలంలోని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నత్తనడకన నడుస్తున్నాయని, దీంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా కూడా మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వారు ఎంపీడీఓ కార్యాలయ అధికారిణి సిహెచ్ సుభాషిని గారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి గారు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రంగరాజు రాజేష్ గారు, సాగర్, రమేష్, శ్రీకాంత్ నాయక్, రవి, మనోహర్, దీపక్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎండి యూసుఫ్, కలకోట ఐలయ్య, బోనగిరి శ్రీకాంత్, తాతారావు, ధరావత్ నాగమణి, బావుసతీష్, మునావర్, అజర్, రవితేజ, గూడెల్లి ముఖేష్, సుమంత్, చుంచుపల్లి మైనారిటీ నాయకులు హైమద్ రామంచి శీను, శివ, మాచర్ల ప్రదీప్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ జిల్లాలో నమోదవుతున్న కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ, శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దష్టిలో ఉంచుకుని, శాఖలు నిరంతర పర్యవేక్షణతో కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో దీనిని మరిన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలకు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతను మాదకద్రవ్యాల అలవాటు వైపు మళ్లకుండా ఆరోగ్యకరమైన దిశలో నడిపేందుకు శని, ఆదివారాల్లో క్రీడా కార్యక్రమాలు, జుంబా డాన్స్, ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పాల్వంచలోని శ్రీనివాస గుట్టలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం చేపట్టి, అక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం వనవిహారాల్లో కుటుంబాలు, పిల్లలు ఉపయోగించే సౌకర్యాలను మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపించిన వెంటనే సమాచారాన్ని పోలీసులకు చేరవేసి తక్షణ చర్యలు నిర్ధారించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీఅడిక్షన్ సెంటర్ల పనితీరును బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఔషధాల స్టాక్ వివరాలను ప్రతి నెల క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అక్రమ విక్రయాలను అరికట్టాలని డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు ఆదేశించారు. ఇంటర్ కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై చైతన్యం పెంచాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా సాగు చేపట్టిన, సరఫరా చేసిన ఆ వివరాలను 1908 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, పోలీస్ మరియు అటవీశాఖ అధికారులు, డ్రగ్ కంట్రోల్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి పర్యావరణం పై అవగాహన కల్పించాలి...

- భవిష్యత్ తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దాం
- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి..



**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆడిషినల్ డైరెక్టర్ శ్రీనివాస చారి, ఏ యం ఓ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి,సత్తుపల్లి మండడల విద్యాధికారి ఎన్. రాజేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పర్యావరణ పై అవగాహన కల్పించి భవిష్యత్తుతరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు. మా తరం వారు కలుషితం లేని ప్రకృతిని చూశాం కానీ ఈ రోజుల్లో భూమి నీరు గాలి చివరికి మనం తినే ఆహారం కూడా కలుషితమై ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు పెద్దలు కావున మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉంది మీ పాఠశాలలో ప్రతి ఒక్కరి పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి మళ్లీ సంవత్సరం తర్వాత మీ పుట్టినరోజుకి మళ్లీ మొక్క యొక్క పుట్టినరోజు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ప్రతి రక్ష బంధన్ రోజు వృక్షాబంధన్ చేసి మీ కుటుంబంలో ఒకరిగా గుర్తించాలని అన్నారు. మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ల ఉపయోగాలు పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పుడమి సంపాధకులు రమేష్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వరరావు, మెంటార్ టీచర్ శ్రీదేవి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎర్త్ లీడర్స్ సిజీ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనగాం గ్రామంలో కల్లుగీత కార్మికుల రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



**చర్చ:- అక్కన్నపేట్ :** అక్కన్నపేట మండలం జనగాం గ్రామంలో ఈనెల 28వ తేదీ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్న గీతన్నల రణభేరి బహిరంగ సభ పోస్టర్‌ను ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడిచినా గీతా కార్మికుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచెట్టు నుండి పడిపోయి మృతిచెందిన గీతా కార్మికుల కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం నుంచి 30 కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియా బకాయిలు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గీతా కార్మికుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని గుర్తుచేశారు. అలాగే బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి సభలో స్పష్టంగా ప్రకటించినప్పటికీ అమలు కనిపించలేదని విమర్శించారు. పెన్షన్ల విషయంలో కూడా కొత్త పెన్షన్లు జాడలేదని, పాత పెన్షన్‌ను 2000 నుండి 4000కు పెంచుతామని చెప్పి మాట తప్పారని నాయకులు మండిపడ్డారు. గీతా కార్మికులకు రక్షణ కోసం అవసరమైన సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ సమస్యలను పట్టించుకోకపోవడం వలన గీతా కార్మికుల ఆవేదనను వ్యక్తం చేస్తూ సూర్యాపేటలో రమణ అధ్యక్షతన "గీతన్నల రణభేరి" సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ శ్రీనివాస్, జనగాం గౌడ సంఘం అధ్యక్షులు పూదరి బిక్షపతి, పూదరి పెద్దన్న, పూదరి కనకయ్య, పూదరి రవీందర్, పూదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గీతా కార్మికుల హక్కుల సాధన కోసం సభలో పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని బలపరచాలని నాయకులు పిలుపునిచ్చారు.

## తూకాల్లో మోసం చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

- లైసెన్స్ లేకుండా అక్రమ వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు...
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- కాటలో మోసం రైతులు జాగ్రత్త..







**చర్చ, సత్తుపల్లి:** తల్లాడ మండలంలో పలు గ్రామాలలో పత్తి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రానిక్ కాటాల్లో రిమోట్ తో పత్తి తూకాన్ని తక్కువగా చూపిస్తూ మోసం చేస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూతల్లాడ మండలానికి చెందిన ఎలాంటి అనుమతులు లేకుండా పత్తి వ్యాపారం చేస్తున్న పలువురు వ్యక్తులుఎలక్ట్రానిక్ కాటాలలో రిమోట్ తో క్వింటాకు15 కేజీల నుంచి 20 కేజీలు తక్కువ చూపిస్తూ మోసం చేస్తుండగా తల్లాడ పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారితో పాటుగా 6 టాటా ఏసీ వాహనాల తో పాటు ఆరు ఎలక్ట్రానిక్ కాటాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న 60 మంది వ్యాపారులపై బైండోవర్ కేసులు నమోదు చేశారని అన్నారు.రైతులు ఎంతో కష్టపడి సాగుచేసిన పంటలను అమ్ముకునే ప్రయత్నంలో దళారులు అక్రమ పద్ధతిలో కాటాలలో మోసం చేస్తూ తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలిపారు.అలాంటి వ్యాపారులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లైసెన్స్ లేకుండా అక్రమంగా వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఖనిలో దారి మైసమ్మ గుడుల కూల్చివేతపై హైకోర్టులో పిటిషన్

- కూల్చి వేసిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని

హైకోర్ట్ ను ఆశ్రయించిన సామాజిక కార్యకర్త మద్దెల దినేష్






**చర్చ,గోదావరిఖని:** ఈనెల 5వ తేదీన గోదావరిఖనిలో ని పలు డివిజన్లలో రోడ్లకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో రామగుండం మున్సిపల్ అదికారులు 46 దారి మైసమ్మ,గ్రామ దేవతల ఆలయాలను కూల్చి వేశారు.ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దారి మైసమ్మ గుడులను కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ రామగుండం నగర పాలక సంస్థ అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గౌరవ హైకోర్ట్ లో పిటిషన్ %ఔ. చీ% 35220 /2025 దాఖలు చేసినట్లు సామాజిక కార్యకర్త ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఓ ప్రకటన లో తెలిపారు.నేడు హైకోర్టు లో కూల్చివేతలపై విచారణ జరుగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా మౌనం వహించారని పేర్కొన్నారు.మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఇంచార్జికమిషనర్ అరుణ శ్రీ మరియు టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ పేర్లను పిటిషన్ నుండి తొలగించాలని కొరగా హై కోర్ట్ నిరా కరించినట్లు తెలిపారు.కూల్చివేతలపై రెండు వారాలు గడువు ఇస్తూ ఎందుకు కూల్చారో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని కోర్టు ఆదేశించినట్లు తెలిపారు. కూల్చివేతలపై పోలీస్ శాఖ విచారణ చేసి డీటెయిల్డ్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ,జిల్లా కలెక్టర్ ప్రత్యేక కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు. పిటిషనర్ తరుపున సీనియర్ కౌన్సిల్ ఏ. రవీందర్ రెడ్డి, అడ్వకేట్ సావన్ చక్రవర్తి పాల్గొన్నట్లు మద్దెల దినేష్ పేర్కొన్నారు..

## అక్కన్నపేట మండలంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**చర్చ:- అక్కన్నపేట్ :** ఈరోజు భారత దేశ మాజీ ప్రధాని ఉక్కు మహిళా శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగపెల్లి ఐలయ్య పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ అని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.గరీబి హటాహొా.. నినాదంతో పేదరిక నిర్మూలన కు విశేష కృషి చేసిన ఉక్కు మహిళ....20 సూత్రాల పథకాలతో ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన దిశాలి..ఆమె శక్తి ధైర్య సాహసాలతో ప్రతిపక్షాల చేత కూడా దుర్గామాతగా కీర్తింపబడిన... ఉక్కు మహిళ భారత దేశ మొదటి మహిళా ప్రధాని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత... భారతరత్నస్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ అని అన్నారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాము లింగంపల్లి సారయ్య బందరం రాజయ్య బెజ్జంకి సారయ్య మోహన్ నాయక్ సామి రెడ్డి చింతల బాలరాజ్ పులికాసి రమేష్ వల్లపు పరశు రాములు ధరవత్ తిరుపతి నాయక్ అనిల్ కుమార్ నందవరం సంపత్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాత ఫారెస్ట్ బంగ్లాను కమ్యూనిటీ హాల్‌గా మార్చండి

- ఐటిడిఏ పిఓ కి వినతి పత్రం అందించిన ఆదివాసి జెఏసి



**చర్చబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** చర్ల మండలం ఆర్ కొత్తగూడెం పంచాయతీ నందు శిథిలావస్థకు చేరిన ఫారెస్ట్ బంగ్లాను కూల్చి ఆదివాసి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం చింతగుప్ప గ్రామానికి విచ్చేసిన ఐటీడీఏ పీవో బి.రాహుల్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా జేఏసీ సెక్రెటరీ కంగాల అభి మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గ్రామాల నుంచి పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం గిరిజనులు వస్తూ ఉంటారన్నారు. సాయంత్రం అయితే ఇంటికి వెళ్ళలేని పరిస్థితి ఉంటుందని, ఈ కమ్యూనిటీ హాల్ గిరిజనులకు షెల్టర్ తీసుకోవడానికి, గ్రంథాలయంగా ఉపయోగప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర చైర్మన్, ఇరప రాజు దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యదర్శి కాక నరసింహారావు, నూప రమేష్, తుర్రం రవి, రాజు, మడకం చందు, కాక జంపన్న, కాకా సర్వేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంజనాద్రి గుట్టపై సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులు



**చర్చ,రామగుండం :** రామగుండం బి పవర్ హౌస్ సమీపంలో అంజనాద్రి గుట్టపై దనుర్బాన రామాంజనేయ ట్రస్ట్ ఆద్వర్యంలో బుధవారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. బారీ సంఖ్యలో భక్తులు హాజరై వ్రతంలో పాల్గొన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం పట్టణ పూర్వవైభవంతో పాటు ఆలయాల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ముఖ ద్వారం అంజనాద్రి గుట్టపై 108 అడుగుల భారీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు ఆయన చెప్పారు. రాముడు నడయాడిన భూమిగా రామగుండం చరిత్ర చెబుతుందని... దానికి నిదర్శనమే ధనుర్బాన సమేత ఆంజనేయ స్వామి ఆర్విర్భవించడం జరిగిందన్నారు. అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం తోపాటు మతాలకు అతీతంగా ప్రార్థనా మందిరాలను నిర్మిస్తామన్నారు. ప్రజల ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉరకలు పెట్టిస్తామన్నారు. ధనుర్బాన సమేత ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ ప్రాంతంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్తీక మాసం వన భోజనాల్లో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు ఉత్సాహంగా పాల్పంచుకున్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరసన




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** విద్యార్థుల సమస్యలపై కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని, అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకపోవటం చాలా బాధాకరమైన విషయం అన్నారు. పేదలకు ఉచితంగా ఇల్లు, బస్సు, కరెంటు ఇస్తారు కానీ ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విద్యార్థులకు మాత్రం పాలకవర్గాలు మొండి చేయి చూపిస్తున్నాయన్నారు. నేడు ఏ ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలలో గాని కనీసం బ్లాక్ బోర్డులు, తరగతి గదులు సరిగ్గా లేనటువంటి పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వం ఏ విధంగా అయితే విద్యార్థుల పట్ల మొండి చేయి చూపించిందో ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ముందుకు సాగుతోందన్నారు. స్కాలర్‌షిప్‌లు రాక మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇది ఇలాగే ఉంటే భవిష్యత్తులో పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి ఉండదు కాబట్టి దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సంజయ్, జిల్లా సమితి సభ్యులు నిఖిల్, గణేష్, సాజిత్, అలేఖ్య, రిత్విక తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు రుద్రమదేవిలా ఎదిగితే అణిచివేతకు ఎక్కడా చోటు ఉండదు




**చర్చ:- హుస్నాబాద్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో 'స్త్రీ శక్తి దివస్' సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅధితిగ మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత మేడం మాట్లాడుతూ భారత వీరనారి, అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం, ఆమె నాయకత్వం, త్యాగం, మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని స్మరించుకున్నారు.అమ్మాయిలలో ఉన్న ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలను వెలికితీయడం సమాజం బాధ్యతగా పేర్కొన్నారు.
ప్రతి అమ్మాయి రుద్రమాదేవిలా ముందడుగు వేస్తే ు అణచివేత, వివక్ష, అన్యాయం అన్నీ తుడిచిపెట్టుకుపోతాయని తెలిపారు.అమ్మాయిల విద్య, రక్షణ, స్వీయాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ భారతదేశం ఎందరో వీరులను, వీరమాతలను ప్రసవించిన పవిత్ర భూమి అని రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అత్యున్నత స్థానంలో నిలిచిన వీరనారి అని పేర్కొన్నారు. 1857 స్వాతంత్ర్య సమరంలో ఆమె పోషించిన పాత్ర, బ్రిటిష్ అణచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అన్నారు.రాణి లక్ష్మీబాయి ధైర్యం, నాయకత్వం, దేశభక్తి ప్రతి భారత యువతి%-%యువకుడు ఆకళింపు చేసుకోవాల్సిన విలువలు అని, స్వీయ బలం, స్వీయ రక్షణ, సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం స్త్రీ శక్తి దివస్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. భారత సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపురూపమైందని, రుద్రమదేవి, చెన్నమ్మ, అహల్యాబాయి హోల్కర్, రాణి దుర్గావతి వంటి వీరనారులను స్మరించుకుంటూ మహిళా శక్తి అపారమని అమ్మాయిలు రుద్రమదేవిలా ఎదిగితే అణచివేత కు ఎక్కడ చోటు వుండదు అని అన్నారు, ఈ కార్యక్రమంలొ నగర కార్యదర్శి చరణ్,కళాశాల కార్యదర్శి అభినయ శ్రీ, నగర సంయుక్త కార్యదర్శి అంజి, విద్యార్థినిలు లావణ్య,అర్చన,మనస,సిరి, మరియు తదితరులు పాల్గొన్నారు.ద

## ఘనంగా ఎల్ ఐ సి రామగుండం శాఖ ఆవిర్భావ దినోత్సవం



**చర్చ,గోదావరిఖని:** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ ఐ సి) రామగుండం శాఖ స్థాపించి 38 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీమా రంగంలో ఎల్ ఐ సి దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిచిందన్నారు. కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందిస్తూ ప్రజలకు నమ్మకంగా నిలిచిందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో అధికారులు బట్టారి ఆంజనేయులు, కట్టా శ్రీనివాస్, శంకరయ్య, బత్తుల మహేష్, వర్ధినేని అవినాష్ రావు, శివకుమార్, వికాసాధికారులు ఎల్వి రమణారెడ్డి, పి.రవీందర్ రెడ్డి, పి.శ్రీనివాస్, డి.లక్ష్మారెడ్డి, ఏజెంట్ల సంఘం నాయకులు జనగామ సదయ్య, కటకం సతీష్, అంబాల బాబు, చింతల శ్రీనివాస్, జె.వి. రమణారావు, గుడికందుల రవి, భాస్కర్ల కుమారస్వామి, ఎస్. రమేష్, చింతం శ్రీనివాస్, మిట్ట సత్యం, కందుల శ్రీనివాస్, ఐ. శ్రీనివాస్, వి. తిరుపతిరెడ్డి, ఆర్. రవి, పి. నగేష్, కే. శ్రీధర్, ఎండి నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారుద

## భద్రాచలంలో ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

- ఐటిడిఏ రోడ్డుకు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలి
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకి వినతిపత్రం



**చర్చ, భద్రాచలం:** మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో బొగ్గ నారాయణకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాన రహదారులపై నిత్యం వందలాదిగా వాహనాలు, ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. పట్టణంలోని ఐటిడిఏ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు, కళాశాల, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ రోడ్డుకు తక్షణం మరమ్మతులు చేయాలని, మండల పరిధిలోని గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణ చంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, నరసింహులు, బాసిపోయిన మోహన్ రావు, కొలిపాక శివ తదితరులు ఉన్నారు.

## ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు



**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఇందిరా గాంధీ ప్రధానిగా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కుదు, గుడ్డ, ఇల్లు అనే నినాదంతో దేశంలోని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని గుర్తు చేశారు. త్యాగాలతో కూడిన వారి కుటుంబాన్ని నేడు కొంతమంది నాయకులు విమర్శించడం మానుకోవాలన్నారు. ఉన్నత కుటుంబంలో ఉన్న కేవలం దేశ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాలలోకి వచ్చి ప్రాణత్యాగం చేసిన గొప్ప కుటుంబం వారిదన్నారు.

# గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలని బీఆర్ఎస్ నిరసన

**కొత్తగూడెం కార్పొరేషన్‌లో సమస్యలు పరిష్కరించాలి : మాజీ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి**





**చర్చ, కొత్తగూడెం:** గత మూడు నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి రామవరం గోధుమ వాగు బ్రిడ్జిపై నిరసన తెలిపారు. పాడైన రోడ్లు బాగు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సీతాలక్ష్మి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల పార్టీ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రోడ్లు బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రావడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం వ్యాప్తంగా ఎక్కడ గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని, రామవరంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో కోతులు, కుక్కల బెడద తగ్గించాలని తెలిపారు. రామవరం వనమా పార్కు నేమ్ బోర్డును సరి చేయాలని, పర్యవేక్షణ లోపం కారణంగా మరుగున పడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ వ్యాప్తంగా పాడయినచోట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్విన సీసీ రోడ్లను తిరిగి నిర్మించి పంపు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. మూలనపడ్డ పారిశుధ్య ట్రాలీలకు మరమ్మతులు చేసి వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రిని అందజేయాలని తెలియపరిచారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, అంబుల వేణు, తోగరు రాజశేఖర్, తాండ్ర శీను, పల్లపురాజు దూడల కిరణ్, హుస్సేన్, పిల్లి కుమార్, రామిళ్ళ మధు, మునీర్, తమ్మిశెట్టి అశోక్, మద్దెల సుధీర్, వెంకటరమణ, రిజ్వాన్, అజ్మీర విజయ్, బుద్ధి మధుసూదన్ రావు, పేరం సందేశ్, వంటేరు కళ్యాణ్, పూర్ణచందర్ నాయక్, మనోజ్, సిద్ధు, అనీష్, హైమద్, అజ్జు, రిజ్జు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను ప్రస్తావించే శక్తిలేని కేంద్రం రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు రాజీనామా చేయాలి

- రైతు సమస్యలను గాలికి వదిలేసి, రాజకీయాలు చేస్తున్న మంత్రులు.
- సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి.
- పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.8110 చెల్లించాలి.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి.
- వడ్లకి బోనస్ వెంటనే చెల్లించాలి.
- ఏటూరు నాగారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న
- బి ఆర్ ఎస్ యువ నాయకులు వావిలాల కిషోర్ కుమార్




**చర్చ ములుగు జిల్లా బ్యూరో నవంబర్ 19:** (ఏటూరు నాగారం) ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయినటువంటి వరంగల్ మార్కెట్ గాని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మార్కెట్ శాఖ అధికారికంగా విడుదలచేసిన బులిటెన్ లో ఎవరు కూడా పత్తి తీసుకురావద్దని,మేము చెప్పే వరకు పత్తి తీసుకురావద్దని చేసిన ఆదేశాలను బట్టి చూస్తే ఈ ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యధోరణి అర్ధమవుతుందని కిషోర్ అన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో వహించిన నిర్లక్ష్యం కారణం వల్ల రైతులు పత్తిని సకాలంలో అమ్మకపోవడం వల్ల అకాల వర్షాలకు పత్తి తడిచిపోయింది.ఈ రోజు కారణాలు చెప్తూ పత్తి తేమగా ఉంది, పత్తి రంగు మారింది, నాణ్యత లేదని కుంటి సాకులు చెప్తు పత్తి కొనుగోలు చేయకపోగా, రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ రోజు పత్తి కొనుగోలు చేయలేము అని చెప్పి మిల్లర్లు సమ్మెకి దిగారు,దానివల్ల ఈరోజు పత్తి కొనుగోలు ఆగిపోయింది.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. పత్తి రైతులకు వచ్చిన కష్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కారణమే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల మీద రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదురైతు బాగుపడాలి గుండెల నిండా ప్రేమ ఉన్న వ్యక్తి నాయకుడు అయితేనే రైతుల జీవితాలు బాగుపడతాయి, ఇలాంటి వాళ్లు గెలిస్తే ఎలాంటి లాభం ఉండదు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్టమైనటువంటి విధానం లేదు రైతుల విషయంలో.ఎందుకంటే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉండగా కూడా ఇంపోర్ట్ డ్యూటీస్ తగ్గించడం వల్ల, విదేశాల నుండి పత్తి కొనుగోలు చేయడం వల్ల ఈ రోజు రైతులు ఇబ్బంది పడుతున్నారు.నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్పీనింగ్ ఇండస్ట్రీస్ కి ఇన్సెంటివ్ ఇస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు అని అన్నారు.ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంత సేపు రాజకీయాలపై పెట్టిన దృష్టి రైతు సమస్యల మీద పెడితే ఈ సమస్య ఉండదని అన్నారు.నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు సమస్యలను గాలికి వదిలేసి రాజకీయాల వైపు దృష్టి పెడుతున్నారు.అయన మొన్నటి వరకు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో తిరిగిండు కానీ ఏనాడూ రైతు మొఖాన చూడలేదు.మంద తుఫాను వల్ల,అకాల వర్షాలకు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు.యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడితే ప్రేక్షక పాత్ర వహించిది తప్ప రైతుల పక్షాన నిలబడట్టువంటి పాపాన పోలేదు.ఋణ మాఫీ కాలేదు, రైతులకు ఇస్తానటువంటి బోనస్ పైసలు అకౌంట్లల్లో పడలేదు.
బీజేపీ నుండి మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు ఉన్నారు, ఏనాడూ రైతు సమస్యల గురించి మాట్లాడలేదు, వాటిని ప్రస్తావించే శక్తి లేదు కాబట్టి ఇలాంటి మంత్రులు మన రాష్ట్రానికి అవసరమా? ప్రజలు ఆలోచించాలన్నారు.ఇలాంటి చేతకాని నాయకులు తక్షణమే కిషన్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తక్షణమే రాజీనామా చేయాలి.ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించే మీ వల్ల ఈ రాష్ట్రానికి, రైతులకు ఎటువంటి ఉపయోగం లేదు.
ఈ రోజు ప్రతిపక్ష పార్టీగా మా మీద గురుతరమైన బాధ్యత ఉంది. కాబట్టి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం, తక్షణమే పత్తి కొనుగోలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు.ఈ జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉన్నారు కొండా సురేఖ , సీతక్క ఉన్నారు కానీ ఏమిచేస్తున్నారు. అదే విదంగా పార్లమెంట్ సభ్యులు అధికార పక్షంలో 8 మంది, ప్రతి పక్షంలో 8 మంది ఉన్నప్పటికీ ఏ రోజు ఇక్కడి సమస్యలను ప్రస్థావించింది లేదు. కనుక 2 రోజుల వరకు ప్రభుత్వాన్నికి గడువిస్తున్నాం, పత్తి కొనుగోలు ప్రారంభించాలి, అదే విధంగా వేసవి కాలం పంట వరి అయిపొయింది ఇంకా బోనస్ పైసలు పడలేదు,వానాకాలం పంట వరి ధాన్యం కొనుగోలు మొదలైంది కాబట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, అదే విదంగా రబీ, ఖరీఫ్ పంటల బోనస్ డబ్బులు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదే విదంగా రైతుల పట్ల నిర్లక్ష్యం చూపితే రైతుల పక్షాన మా కార్యాచరణ ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి



**చర్చ,పెద్దపల్లి ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ బూటకమని,ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ రైతుకూలీ సంఘం,విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, ఏఐఎఫ్టియు నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ నేతలు మాట్లాడుతూ సామ్రాజ్యవాదులకోసం భారత సైన్యం దేశ పౌరులనే వేటాడటం అమానుషమని అన్నారు .మోడీ -అమిత్ షా ఓట్ చోర్ లేకాదు రక్తపిపాసులు అనేది నగ్నసత్యమన్నారు. మధ్య భారతం లోని ఖనిజాల కోసం రక్తపుటేరులు పారిస్తున్నారన్నారు. ఆదివాసులను ఆడవుల్లో నుండి వెళ్లగొట్టేందకే మానవ హననం సాగిస్తున్నారని అన్నారు.
అడవులను, సహజ సంపదను కాపాడే అమాయక ఆదివాసులపై అమానుష దమన కాండ ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని బుద్దిజీవులు, హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్న కేంద్రం మొండి వైఖరి వీడటం లేదన్నారు.
మారేడు మిల్లి అడవులోబూటకపు ఎన్కౌంటర్ లో అమరులైన కామ్రేడ్స్ మాడవి హిడ్మా, హేమ మరో నలుగురి మృతి పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని,మధ్యభారతంలోని పోలీస్ క్యాంపులనుఎత్తివేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో మోహరించిన సాయుధ పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని, పోలీసుల అధీనంలో ఉన్న ఇతర మావోయిస్టు నాయకులకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టు లో హాజరుపరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలొ సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెల్తురు సదానందం ,ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు కట్టా విశ్వనాధం ,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ ,
విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు, రత్న కుమార్తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ప్రజా సంఘాల నాయకులు లక్ష్మణ్, దీరజ్,తదితరులు పాల్గొన్నారు.

# జిగురుగా ఉంటాయని చామ దుంపలను తినడం లేదా



మార్కెట్‌లో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చామ దుంపలు కూడా ఒకటి. ఇవి జిగురుగా ఉంటాయి. కనుక చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ చామదుంపలతో పులుసు, టమాటా కర్రీ చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. చాలా మంది ఈ కూరలను ఇష్టంగా తింటారు. అయితే వాస్తవానికి చామ దుంపలు ఇతర దుంపల కన్నా భిన్నమైనవి. ఇవి అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చామ దుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు తరచూ ఈ దుంపలను తింటుంటే ఫలితం ఉంటుంది.చామ దుంపల్లో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. కనుక ఈ దుంపలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుంది. చామ దుంపలలో ఫైబర్, రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటాయి. కనుక ఈ దుంపలు ఇతర దుంపల్లాగా షుగర్ లెవల్స్‌ను పెంచవు. ఈ దుంపల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువగా ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఎలాంటి భయం లేకుండా ఈ దుంపలను తినవచ్చు. పైగా ఈ దుంపల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.హైబీపీ ఉన్నవారికి. చామ దుంపల్లో పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ దుంపలను తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఈ దుంపల్లో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాల కారణంగా వీటిని తింటే శరీరానికి శక్తి నిరంతరం లభిస్తూనే ఉంటుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.బరువు తగ్గేందుకు..అధిక బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ దుంపలు మేలు చేస్తాయి. సాధారణంగా దుంపలు అంటే బరువు పెంచుతాయి అని అనుకుంటారు. కానీ చామ దుంపలు మాత్రం బరువును తగ్గిస్తాయి. ఈ దుంపల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయ ుదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గడం తేలికవుతుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు తరచూ చామ దుంపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇక ఈ దుంపల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో అధికంగా ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. చర్మ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీని వల్ల చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఈ దుంపల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు, రోగాలు రాకుండా ఉండేందుకు సహాయం చేస్తాయి. ఇలా చామ దుంపలను అనేక లాభాలను పొందవచ్చు.

# జేడీయూ శాసనసభా పక్ష నేతగా నితీశ్ ఎన్నిక



**పాట్నా:** జనతా దళ్ యునైటెడ్ శాసనసభా పక్ష నేతగా ఆ పార్టీ చీఫ్ నితీశ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాట్నాలో బుధవారంనాడు జరిగిన పార్టీ అంతర్గత సమావేశంలో నితీశ్ ఎన్నిక జరిగింది. దీంతో ఈరోజు సాయంత్రం ఎన్డీయే నేతగా నితీశ్ ఎన్నికయ్యేందుకు మార్గం సుగమమైంది. నితీశ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఈనెల 20న ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ నేతలు తెలిపారు.గవర్నర్‌ను కలుసుకోనున్న నితీశ్‌నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను కలుసుకునే అవకాశం ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా గవర్నర్‌కు ఆయన విజ్ఞప్తి చేయనున్నారు. ఎన్డీయే నేతల మద్దతు లేఖను కూడా గవర్నర్‌కు అందజేస్తారు.పదవసారి ముఖ్యమంత్రిగానితీశ్ కుమార్ రికార్డు స్థాయిలో 10వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ఈ కార్యక్రమ సన్నాహకాలను నితీశ్ మంగళవారంనాడు స్వయంగా సమీక్షించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలోనూ, గాంధీ మైదాన్ చుట్టూ భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.ఎన్డీయే కూటమి ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 243 స్థానాలకు 202 సీట్లు గెలిచి భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. మహాగఠ్‌బంధన్ 35 స్థానాలకే పరిమితమైంది. ఎన్డీయే కూటమిలోని బీజేపీ 89 సీట్లు, జేడీయూ 85 సీట్లు, ఎల్‌జేపీఆర్‌వీ 19, హెచ్ఏఎంఎస్ 5, ఆర్‌ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. మహాకూటమిలోని ఆర్జేడీ 25 సీట్లు, కాంగ్రెస్ 6, సీపీఐఎంఎల్ 2, ఐఐపీ 1, సీపీఎం 1 స్థానం గెలుచుకున్నాయి. స్వతంత్రంగా పోటీ చేసిన ఏఐఎంఐఎం 5, బీఎస్‌పీ ఒక సీటు గెలుచుకున్నాయి.

# ఏం చేస్తారో తెలియదు కోవైలో అన్నీ గెలవాల్సిందే



**చెన్నై:** వచ్చే యేడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోయంబత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి అభ్యర్థులే గెలవాలని, ఆ దిశగా నియోజకవర్గాల ఇన్‌చార్జులు గట్టిగా ప్రయత్నించాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని స్టాలిన్ జూలై నుంచి 'ఉడన్ పిరప్పే వా' పేరుతో నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయన 80 నియోజక వర్గాల నేతలతో సమావేశమయ్యారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో కోయంబత్తూరు జిల్లాలోని సూలూరు, కినత్తుకడవు, వాల్పారై నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో వరుసగా సమావేశమయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో డీఎంకే లేదా దాని మిత్రపక్షాల్లో ఏ పార్టీ అభ్యర్థిని నిలబెడితే సులువుగా గెలుస్తారో సూచించాలని, డీఎంకే తరఫున పోటీ చేయడానికి అంగబలం, ఆర్థిక బలం కలిగిన అభ్యర్థులుంటే తమకు ప్రతిపాదనలు పంపాలని స్టాలిన్ కోరారు. అదే సమయంలో కోయంబత్తూరు జిల్లా పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ జిల్లా అంతటా అన్ని నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి అభ్యర్థుల విజయానికి ప్రణాళికలు, వ్యూహరచన రూపొందించుకుని ఇంటింటి ప్రచారానికి వెళ్ళాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో ఆ జిల్లాలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులెవరూ గెలువకుండా చూడాలని స్టాలిన్ కోరారు.ప్రధాని మోదీకి సీఎం లేఖరాష్ట్రంలో రైతుల సంక్షేమం దృష్ట్యా వరిలో తేమశాతాన్ని 17 నుండి 22 శాతంగా పెంచాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ధాన్యం దిగుబడి వచ్చిందని, ప్రస్తుతం వర్షాల వల్ల ప్రభుత్వ గోదాముల్లో ఉన్న వరిలో తేమ శాతం పెరుగుతూనే ఉంటుందని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని 22 శాతం తేమ కలిగిన ధాన్యం కొనుగోలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ వెళ్లినా మార్పులు లేనట్టేనా



**బెంగళూరు:** రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాలు ఉంటాయని, ఎటువంటి నిర్ణయమైనా జరగవచ్చునని రాష్ట్ర పార్టీ నాయకులు భావించారు. అందుకు అనుగుణంగానే కొన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. 15న ఢిల్లీ వెళ్లి మంత్రివర్గ విస్తరణకు అనుమతులు తీసుకొస్తానని స్వయానా సీఎం సిద్దరామయ్య రెండువారాలక్రితమే ప్రకటించారు. మరికొందరు ఇదే ముహూర్తమని డీసీఎం డీకే శివకుమార్‌కు కీలకమైన పదవి సాధ్యమవుతుందన్నారు. ఇలా మలుపులు తిరిగాయి. మూడురోజులపాటు సీఎం, డీసీఎంలు ఢిల్లీలో ఉండడంతో వివాదం మరింత రచ్చే అయ్యింది. క్షణంలో ఎటువంటి సంచలన నిర్ణయమైనా బహిరంగం కావచ్చునని భావించారు. ఇలా మూడురోజులపాటు సాగిన ఉత్కంఠకు తెరపడింది. 15న సీఎం సిద్దరామయ్యఢిల్లీ వెళ్లి ఒంటరిగా రాహుల్‌గాంధీని కలిశారు. కాసేపటికే డీసీఎం డీకే శివకుమార్ కూడా ఢిల్లీ చేరుకున్నారు. రాహుల్‌గాంధీ నేరుగా సిద్దరామయ్యను మళ్లెప్పుడు వస్తారు, అగ్రనేతలు ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో చర్చించాలని సూచించారు. సోమవారం ప్రధానమంత్రితో అపాయింట్‌మెంట్ ఉందని, ఢిల్లీలో అందుబాటులో ఉంటానని రాహుల్‌గాంధీకి వివరించారు.దీంతో ఖర్గే తీసుకునే నిర్ణయం అమలవుతుందని భావించారు. ఈలోగా మూడు రోజులు ఢిల్లీలోనే గడిపిన డీకే శివకుమార్, ఆయన సోదరుడు డీకే సురేశ్‌లు ఖర్గేను కలిశారు. సోమవారం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత ప్రధానితో కలసి, ఆ తర్వాత రాత్రి మల్లికార్జున ఖర్గేను భేటీ అయ్యారు. సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ప్రధానంగా రాహుల్‌గాంధీ సూచించిన అంశాలను ప్రస్తావించినట్టు తెలిసింది. ప్రస్తుతానికి ఎటువంటి చర్యలు వద్దంటూ సున్నితంగా ఖర్గే తిరస్కరించినట్టు తెలుస్తోంది.దీన్నిబట్టి ప్రస్తుతానికి మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణ వంటి అన్ని అంశాలకు తెరపడినట్టు అయ్యింది. ఒకవేళ అధిష్ఠానం అంగీకరించినా మరో 15రోజుల్లో బెళగావిలో శాసనసభ శీతాకాల సమావేశాలు ఉన్నందున ఆ తర్వాతనే విస్తరణ చేయాలని ఆలోచించారు. రాష్ట్రంలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన ముగుస్తున్న తరుణంలో ఎటువంటిమార్పులు, సంచలనాలు లేవని అధిష్ఠానం తేల్చేసింది.

# గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను భారత్‌కు తీసుకొచ్చిన ఎన్ఐఏ




**న్యూ ఢిల్లీ :**ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో కీలక నిందితుడైన అన్మో ల్ బిష్ణోయ్‌ను అమెరికా డిపోర్ట్ చేయగా, అతనిని ఎన్ఐఏ అధి ారులు భారత్‌కు తీసుకొచ్చారు. అతనితోపాటు మరో 199 మం దిని కూడా అమెరికా డిపోర్ట్ చేసింది. వారిలో ఇద్దరు పంజాబ్ మోస్ట్ వాంటెడ్ జాబితా ఉండగా, మరో 197 మంది అమెరి కాలో అక్రమంగా నివసిస్తున్నవారు కావడం గమనార్హం. బుధవా రం మధ్యాహ్నం దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో, వీరిని తీసుకొచ్చిన ఫ్లైట్ ల్యాండ్ అయ్యిందని అధికా రులు తెలిపారు.అమెరికా నుంచి తీసుకొచ్చిన గ్యాంగ్ స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టులో హాజరు పరుస్తారని సమాచారం. వాస్తవానికి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ తమ్ముడే ఈ అన్మోల్‌బిష్ణోయ్ గతేడాది ఏప్రిల్ నెలలో బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులకు బాధ్యత వహిస్తూ స్వయంగా ఇతనే సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం గమనార్హం. దీనితో ముంబయి పోలీసులు ఇతనిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు.అన్మోల్ బిష్ణోయ్ చాలా కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు. 2022లో ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో కూడా ఇతను అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. అయితే మూసేవాలా హత్యకు కొన్ని రోజుల ముందు అన్మోల్ నకిలీ పత్రాలు ఉపయోగించి దేశం దాటి వెల్లాడని నిఘా వర్గాలు గుర్తించాయి. అతనిపై వివిధ ప్రాంతాల్లో దాదాపు 20 వరకు కేసులు నమోదు అయ్యాయి. అతని గురించి సమాచారం ఇచ్చిన వారికి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రూ.10 లక్షల రివార్డు కూడా ప్రకటించడం గమనార్హం.అన్మోల్ బిష్ణోయ్ విదేశాల్లోనూ క్రిమినల్ కార్యకలాపాలు నిర్వహించేవాడు. అక్కడ నుంచే ఆజ్ఞలు ఇస్తూ, తన అనుచరులతో భారత్‌లో పలు క్రైమ్స్ చేయించినట్లు పోలీసులు గుర్తించారు. అందుకే అతడిని భారత్‌కు రప్పించేందుకు ముంబయి పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే గతేడాది అన్మోల్ అమెరికా పోలీసులకు చిక్కాడు. దీనితో అతనిని అప్పగించాలని ఎన్ఐఏ అధికారులు అమెరికాలోని ఎఫ్‌బీఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీలతో సంప్రదింపులు జరిపారు. దీనితో అమెరికా అన్మోల్ బిష్ణోయ్‌ను డిపోర్ట్ చేసింది.ఉగ్రవాద సంస్థల జాబితాలోకి బిష్ణోయ్ గ్యాంగ్‌అంతకు ముందు ఇటీవలె భయం, భయానక వాతావరణం సృష్టిస్తోందంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాం గ్‌ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది కెన డా ప్రభుత్వం. తమ దేశంలో హింస, ఉగ్రవాద చర్యలకు స్థానం లేదని కెనడా ప్రభుత్వం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. ముఖ్యంగా నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకొని భయం, బెదిరి ంపు వాతావరణాన్ని సృష్టించే కార్యకలాపాలకు తమ దేశంలో చోటులేదని పేర్కొంది. భారత జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ) అజీత్ డోభాల్ ఇటీవల కెనడా ఎన్ఎస్ఏ నథాలీ డ్రౌయిన్‌తో విస్తృత సంప్రదింపులు చేపట్టారు. ఈ క్రమంలో బిష్ణోయ్ గ్యాంగ్‌పై కెనడా ఉగ్రముద్ర వేశారు. అయితే ఈ నిర్ణయంతో కెనడాలోని బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఆస్తులు, వాహనాలు, స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యక్రమాలకు నిధుల సేకరణ, వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో బిష్ణోయ్ ముఠా సభ్యులను విచారణతో పాటు ముఠా సభ్యులపై ఆ దేశ పోలీసులు నిఘా ఉంచనున్నారు.

# ట్రిబ్యునల్స్ చట్టంపై సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు



**న్యూ ఢిల్లీ :** ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం–2021లోని పలు కీలక నిబంధనలను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇవన్నీ ట్రిబ్యునళ్లలో సభ్యుల నియామకాలు, పదవీకాలాలు, పదవీ నిబంధనలతో ముడిపడిన నిబంధనలు కావడం గమనార్హం. ఆయా రూల్స్‌లో స్వల్ప మార్పులతో కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్‌ను తీసుకొచ్చినందున, పాత రూల్స్‌ను కొట్టివేశామని దేశ సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తీర్పు ఇచ్చింది. తాము కొట్టివేసిన 'ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం–2021'లోని నిబంధనలు అధికారాల విభజన సూత్రాలకు, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు విఘాతం కలిగించేలా ఉన్నాయని బెంచ్ వ్యాఖ్యానించింది. అలాంటి రూల్స్‌ను ట్రిబ్యునల్స్ చట్టంలో తిరిగి చేర్చకూడదని పేర్కొంది.ట్రిబ్యునల్స్‌లోని పెండింగ్ కేసులపై కీలక వ్యాఖ్య"వివిధ ట్రిబ్యునల్స్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం బాధ్యత కేవలం న్యాయవ్యవస్థదే కాదు. ఈ బాధ్యతను ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా పంచుకోవాల్సిన అవసరం ఉంది. ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టంలోని పలు నిబంధనలను గతంలో పలు తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో శాసనబద్ధ మార్గంలో ఆయా నిబంధనల్లో పార్లమెంటు మార్పులు,చేర్పులు చేసింది. సుప్రీంకోర్టు కొట్టివేసిన పాత నిబంధనల్లో మార్పులు చేసి, కొత్త నిబంధనలను కేంద్ర సర్కారు అమల్లోకి తీసుకొచ్చింది. ఆ రెండి ంటిని పోల్చి చూశాకే, ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం–2021లో ఉన్న ఆచరణ యోగ్యం కాని, రాజ్యాంగబద్ధంకాని పాత నిబం ధనలను ఇప్పుడు కొట్టివేశాం" అని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు.ఆ ట్రిబ్యునళ్లలో పదవీ కాలాలపై కొత్త ఆదేశాలుఆదాయపు పన్ను అప్పీళ్ల ట్రిబ్యునల్ (ఐటీఏటీ), కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీళ్ల ట్రిబ్యునల్ (సీఈఎస్టీఏటీ)లలో ఉన్న సభ్యులు 62 ఏళ్ల వరకు కొనసాగొచ్చని గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునరుద్ధరించింది. అయితే ఆయా ట్రిబ్యునళ్ల ఛైర్‌పర్సన్లు లేదా అధ్యక్షులు 65 ఏళ్లు నిండే వరకు పదవుల్లో కంటిన్యూ కావచ్చని తెలిపింది.

# ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు వేగవంతం చేస్తాం




**ఢిల్లీ, నవంబరు18:** ఢిల్లీలో నెలకొన్న కాలుష్యం పై ఆ రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా స్పందించారు. ఢిల్లీ కాలుష్యంపై తమ ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, వాహనాల కాలుష్యాన్ని పరిష్కరించడానికి త్వరితగతిన చర్యలు చేపట్టామని వివరించారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో హాట్‌స్పాట్‌లను గుర్తించామని చెప్పుకొచ్చారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా.ఢిల్లీలో దాదాపు 62 హాట్‌స్పాట్‌లను గుర్తించామని పేర్కొన్నారు. వాటిని ఆపగలిగితే, కాలుష్యం మరింత తగ్గుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. అందరం కలిసి కాలుష్యంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇది ఢిల్లీ ప్రభుత్వం కాలుష్యంపై చేస్తున్న యుద్ధమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి.. ఈ యుద్ధంలో పోరాడటానికి ప్రజలు తమతో కలిసి రావాలని కోరారు. కాలుష్య కారకాలపై తమ ప్రభుత్వం అన్వేషణ చేస్తోందని మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు.

# ఈడీ కస్టడీకి అల్-ఫలాహ్ యూనివర్సిటీ చైర్మన్




**ఢిల్లీ:** ఎర్రకోట పేలుళ్లల్లో కీలకంగా నిలిచిన ఫరీదాబాద్ అల్–ఫలాహ్ యూనివర్సిటీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆ సంస్థ చైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిఖీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సిద్ధిఖీని ఈడీ అరెస్ట్ చేసింది. మంగళవారం అరెస్ట్ చేసిన సిద్ధిఖీని ఈ రోజు సాకేత్ కోర్టులో ఈడీ హాజరు పరిచింది .మనీ లాండరింగ్ కేసులో విచారణ నిమిత్తం 13 రోజుల పాటు సిద్ధిఖీని ఈడీ కస్టడీకి అప్పగించడానికి కోర్టు అనుమతించింది. ఫీజుల రూపంలో వసూలు చేసిన రూ. 415 కోట్లు మొత్తాన్ని నకిలీ అకౌంట్ల ద్వారా హవాలా మార్గంలో సిద్ధిఖీ మళ్లించినట్లు ఈడీ గుర్తించింది. సిద్ధిఖీ నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకుంది. నిధుల మళ్లింపు, మనీలాండరింగ్?కు పాల్పడినట్లు నిర్ధారించుకుంది. అలాగే అక్రిడిటేషన్ లేకున్నా ఉన్నట్లుగా విద్యార్థులను తప్పుదారి పట్టించినట్లు గుర్తించిన ఈడీ ఈ విషయంపై కూడా విచారించనుందఢిల్లీ పేలుళ్ళకు సంబంధించి ఇప్పటి వరకు అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అందరూ అల్ ఫలాహ్ యూనివర్శిటీకి చెందినవారే ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ళల్లో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందారు. ఇంకా కొంత మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది.

# డిప్యూటీ సీఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్



**పాట్నా:** నితీశ్ కుమార్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా తిరిగి కొత్త ప్రభుత్వంలో అదే పదవుల్లో కొనసాగనున్నారు. పాట్నాలో బుధవారం ఉదయం జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గురువారంనాడు జరిగే ఎన్డీయే ప్రభుత్వ ప్రమాణస్వీకారంలో సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా తిరిగి డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం స్వీకారం చేస్తారు.జేడీయూ ఎల్పీ నేతగా నితీశ్మరోవైపు, జేడీయూ లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. పాట్నాలో బుధవారం జరిగిన జేడీయూ ఎమ్మెల్యేల సమావేశంలో నితీశ్‌ను ఏకగ్రీవంగా తమ నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఎన్డీయే నేతగా నితీశ్ ఎన్నికకు మార్గం సుగమమైంది. ఈనెల 20న ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతుండగా, గవర్నర్ ఆరిఫ్ అహ్మద్ ఖాన్‌ను నితీశ్ కలుసుకుని కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. ఎన్డీయే మద్దతు లేఖలను కూడా అందజేస్తారు.ముహూర్తం ఖరారుమరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు.

# హిందూ మహిళలు విల్లు రాయాలి



**న్యూ ఢిల్లీ :** దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది.మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది.

# న్యాయ విచారణ జరపాల్సిందే సీపీఎం డిమాండ్



**విజయవాడ, నవంబర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏజెన్సీలో నిన్న, ఈరోజు జరిగిన వరుస ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులను ముందుగానే నిర్బంధించి, అరెస్టు చేసి కోర్టు ముందు ఉంచే అవకాశం ఉన్నప్పటికీ పోలీసులు అన్యాయంగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని వార్తలు వచ్చాయన్నారు. చట్ట విరుద్ధమైన బూటకపు ఎన్‌కౌంటర్లను సీపీఎం ఖండిస్తుందని తెలిపారు. విజయవాడ, ఏలూరు, కాకినాడ వంటి నగరాల్లో పోలీసులు దాడులు చేసి 50 మందికి పైగా మావోయిస్టులు, వారి అనుయాయులను నిర్బంధించారన్నారు.వివిధ చోట్ల నిర్బంధించబడిన వీరిని వెంటనే సంబంధిత న్యాయ స్థానాల ముందుంచాలని కోరారు. అమాయక గిరిజనులను మావోయిస్టులకు సహకరిస్తున్నారని, మిలిషియాగా పనిచేస్తున్నారని పోలీసులు వివిధ రూపాల్లో వేధిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. వేధింపులను, నిర్బంధాన్ని వెంటనే నిలిపివేయాలనిసీపీఎం నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.కాగా.. రాష్ట్రంలోని వివిధ జిల్లాలో పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. వైద్య పరీక్షల అనంతరం వారందరినీ పోలీసులు న్యాయమూర్తి ముందు ఉంచారు. వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అలాగే కూడా అదే ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగగా... కీలక నేతలు హతమైన విషయం తెలిసిందే.

# హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు



పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న ఏబీఎన్ తో మాట్లాడారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు.భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుంది.' అని జంపన్న వ్యాఖ్యానించారు.'పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది. మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండి.' అని జంపన్న మావోలకు హితవు పలికారు.'పోలీసులు ముందు లొంగిపోవడం అవమాన కరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చు.. ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం. హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణేష్, సాగర్, జనార్దన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

# ఏసీబీ కోర్టు ముందు లొంగిపోవాలంటూ మద్యం స్కాం నిందితులకు హైకోర్టు ఆదేశం




**అమరావతి, నవంబర్ 19:** ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం



**అమరావతి, నవంబర్ 19:** వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కాంలో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్ ప్రక్రియకు సర్కార్ అంగీకారం తెలిపింది. కీలక నిందితుడైన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ స్కాంలో చెవిరెడ్డి కుటుంబం కమిషన్లు, కిక్ బ్యాక్‌లు తీసుకుని భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ తేల్చింది. సిట్ దర్యాప్తు నివేదిక, విన్నపం మేరకు చెవిరెడ్డి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పేరిట ఉన్న ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. కేవీఎస్ ఇన్ ఫ్రా ఎండీగా ఉన్న చెవిరెడ్డి లక్ష్మీకాంతమ్మ అలియాస్ లక్ష్మి పేరిట ఆస్తులతో పాటు.. సీఎంఆర్ ఇన్ ఫ్రా పేరిట చెవిరెడ్డి మరో కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తులను అటాచ్‌మెంట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం అక్రమాలతో చెవిరెడ్డి కుటుంబం రూ.63. 72 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో వెల్లడైంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆస్తుల విలువను కేవలం 8 కోట్ల 85 లక్షల 47 వేల 693గా తగ్గించారని సిట్ పేర్కొంది. రూ.54 కోట్ల 87 లక్షల 17 వేల 107 కంటే ఎక్కువ మొత్తాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని సిట్ అధికారులు తేల్చారు. చెవిరెడ్డి కుటుంబం రూ.54.87 కోట్లపైగా మొత్తాన్ని లెక్కల్లో చూపకుండా బ్లాక్ మనీగా మలచినట్లు గుర్తించింది. తిరుపతి జిల్లా చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్, తొట్టంబేడు జాయింట్ రిజిస్ట్రార్ల వద్ద రిజస్ట్రేషన్ చేసినట్లు బయటపడింది.నెల్లూరు జిల్లా గూడూరు, పొదలకూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ల వద్ద రిజిస్ట్రరైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం ఆదేశించింది. చిత్తూరు జిల్లా పుత్తూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిందితుడు చెవిరెడ్డి కుటుంబం పేర్లతో రిజిస్ట్రేషన్ అయినట్లు సిట్ గుర్తించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని చెవిరెడ్డి కుటుంబం మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధారించింది. వెండోడు లోని అరబిందో ఫార్మాకు కేవీఎస్ ఇన్‌ఫ్రా ద్వారా 263.28 ఎకరాల భూమి కొనుగోలు, అమ్మకంలో మోసం జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. తక్కువ సమయంలోనే భూమి విలువలను అసాధారణంగా పెంచి నల్లధనాన్ని తెల్లగా మార్చారని సిట్ నివేదించింది. ఈ లావాదేవీల ద్వారానే కేవీఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రూ.13.3 కోట్ల బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చారని తేల్చింది. మద్యం కుంభకోణం నుంచి కమిషన్లు, కిక్ బ్యాక్‌లతో చెవిరెడ్డి కుటుంబం భారీగా స్థిర, చర ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో బయటపడింది.అవినీతి నిరోధక చట్టం, క్రిమినల్ లా లోని పలు సెక్షన్ల ప్రకారం అటాచ్‌మెంట్‌కు అనుమతించాలని ప్రభుత్వాన్ని సిట్ కోరింది. ఆస్తుల అటాచ్‌మెంట్‌కు విజయవాడ కోర్టులో దరఖాస్తు చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆనంద్ మహీంద్రా ట్వీట్‌కు ఏపీ సీఎం రీట్వీట్



**అమరావతి, నవంబర్ 19:** సోషల్ మీడియా ఎక్స్‌లో ఆనంద్ మహీంద్రా చేసిన ట్వీట్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఆనంద్ జీ మంచి మాటలకు ధన్యవాదాలు అంటూ రీట్వీట్ చేశారు ముఖ్యమంత్రి. భారత్ గొప్ప మార్పు దిశగా ముందడుగు వేస్తోందని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం సరికొత్త దారులను పాలసీ రూపకల్పనల ద్వారా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ చంద్రబాబు రీట్వీట్ చేశారు. అంతకముందు.. టెక్ దిగ్గజం ఆనంద్ మహీంద్రా.. చంద్రబా బుపై ప్రశంసలు కురిపించారు. ప్రకృతిలో నిలువరించలేని బలం కలిగిన వ్యక్తి ఈ మనిషి అంటూ సీఎంను ఉద్దేశించి ఎక్స్ వేదికగా కొనియాడారు. దశాబ్దాలుగా తాను కేవలం అభివృద్ధినే చూడటం లేదని, పాలసీలను కూడా వినూత్నంగా రూపొందించడం గమనిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, తన చుట్టూ ఉన్నవారి సామర్థ్యాన్నీ పెంచగలడంటూ విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్ వీడియోలో ఆనంద్ మహీంద్రా చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. దీనికి ప్రతిగా తాజాగా ఏపీ సీఎం రీట్వీట్ చేశారు.

# బాబా చూపిన బాటలోనే నడుద్దాం



**శ్రీ సత్యసాయి జిల్లా , నవంబర్ 19:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగించారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు సత్యసాయి బాబా మన మధ్యే ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చినపుడల్లా బంగారూ అని బాబా పిలచినట్లుగా అనిపిస్తుందని సత్యసాయి బాబాను స్మరించుకున్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన బాటలో మనమంతా నడవాలన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్ట్ విద్య, వైద్య సేవలు అందిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.కాగా.. సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ముందుగా సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో మోదీ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను మోదీ ఆవిష్కరించారు. వీవీఐపీల రాక సందర్భంగా పుట్టపర్తిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# చరిత్రలో ఇదే ప్రథమం మావోల అరెస్ట్‌పై ఏడీజీ



**విజయవాడ, నవంబర్ 19:** మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డామీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధిం చిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారన్నారు.వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈరోజు ఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టెక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు.ఏడీజీ ఇంకా మాట్లాడుతూ. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు.రాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు.అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు.

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం



**కృష్ణా జిల్లా, నవంబర్ 19:** జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరం లోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు.దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బిగ్ షాక్



**అమరావతి, నవంబర్ 19:** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటుగా ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిందితుల ఆస్తులను జప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబసభ్యుల ఆస్తుల జప్తునకు సిట్ అనుమతి కోరగా.. ఏపీ ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం కమీషన్ల ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించింది. సుమారుగా రూ.54 కోట్లను బ్లాక్ మనీగా మార్చినట్లు తేల్చింది. ఈ నేపథ్యంలోనే చెవిరెడ్డి కుటుంబం ఆస్తుల జప్తునకు ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. తర్వాతి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశిస్తూ ఏపీ హోం శాఖ ముఖ్య కార్యదర్శి విశ్వజిత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని చెవిరెడ్డి కుటుంబానికి ఉన్న పలు ఆస్తులు జప్తు చేసే అవకాశాలు ఉన్నాం యి. ఏపీ మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ38గా, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఏ39గా ఉన్నారు.మరోవైపు మద్యం కుంభకోణం కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ ఏసీబీ కోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 11 మంది నిందితుల ఆస్తులు జప్తు చేసేందుకు నవంబర్ నెల ప్రారంభంలో ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో సిట్ అధికారులు నిందితుల ఆస్తులు జప్తు చేసే పనిలో పడ్డారు. ఇందులో భాగంగానే చెవిరెడ్డి కుటుంబం ఆస్తుల జప్తు కోసం అనుమతి కోరగా.. ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను అరెస్ట్

**హైదరాబాద్, నవంబర్ 19:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించడంతోపాటు మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాంపల్లిలోని సింగరేణి భవన్‌ను కల్వకుంట్ల కవితతోపాటు ఆ సంస్థ నేతలు, హెచ్ఎంఎస్ నాయకులు ప్రయత్నించారు. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇరు వైపులా తోపులాట చోటు చేసుకుంది. స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కల్వకుంట్ల కవితతోపాటు పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అంతకుముందు జాగృతి అధ్యక్షురాలు కవిత ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకున్నారు.బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కల్వకుంట్ల కవిత.. ప్రజా సమస్యలపై గళం విప్పుతున్నారు. అందుకోసం జనం బాట కార్యక్రమాన్ని ఆమె ఎంచుకున్నారు. నవంబర్ 17వ తేదీ సోమవా రం. సత్తుపల్లిలోని సింగరేణి ఉపరితల బొగ్గు గనులను సందర్శించారు ఈ సంస్థలో డిపెండింగ్ ఉద్యోగాలనూ కాపాడుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 54 మందిని ఎంపిక చేస్తే.. ముగ్గురిని మాత్రమే తీసుకుని



మిగతా 51 మందిని రద్దు చేశారని విమర్శించారు.సింగరేణి అంశంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సంస్థ కార్మికులపై మాట్లాడడం లేదని విమర్శించారు. సింగరేణిలోని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని.. వేజ్ బోర్డు ప్రకారం వేతనాలు అందజేయాలని.. ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. సింగరేణి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కార్మికుల పిల్లలకు పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 19వ తేదీన జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం విదితమే. కవిత ప్రకటన నేపథ్యంలో బుధవారం ఉదయం సింగరేణి భవన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

# ఊపిరి ఆగకూడదంటే సిగరెట్లు ఆపాలి

**హైదరాబాద్ సిటీ:** ఊపిరి ఆగకుండా ఉండాలంటే పొగతాగడం ఆపాల్సిందేనని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రిలో మంగళ వారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డితో కలిసి సీఓపీడీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎక్కువ కాలం పాటు



పొగతాగడం వల్ల క్రానిక్ అబ్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) వచ్చే అవకాశముందని, నయం చేయడానికి సాధ్యం కాని ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ధూమపానం మానేయాలని సూచించారు.కామినేని ఆస్పత్రి సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఓపీడీ సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాత వచ్చే సమస్య, ఎప్పుడో సిగరెట్‌లు కాల్చి మానేశామనుకున్నా అప్పటికే నష్టం జరగి ఉండవచ్చని అన్నారు. సిగరెట్‌లు తాగేవారితోపాటు పొగ పొయ్యిల వద్ద పనిచేసేవారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశముందని ఆయన తెలిపారు. సీఓపీడీ సమస్యను వీలైనంత ముందుగా గుర్తిస్తే నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశముందని అన్నారు. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ ఒకటే మార్గమని, దీనికి రూ. 3వేల వరకు ఖర్చు అవుతుందని,

# రైతులకు భారీ శుభవార్త చెప్పిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నవంబర్ 19:** తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్ల సమస్యకు తాత్కాలికంగా తెరపడింది. నవంబర్ 17 నుంచి రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు కొనుగోళ్లను నిలిపివేసిన నేపథ్యంలో.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. తెలంగాణలో పత్తి కొనుగోళ్లపై ఏర్పడిన ప్రతిష్టంభన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చర్చలతో తొలగిపోయింది. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల వివాదం కారణంగా నిలిచిపోయిన కొనుగోళ్లు నవంబర్ 19 నుంచి తిరిగి ప్రారంభమవుతాయి. కఠిన నిబంధనలు, ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలు షరతులపై మిల్లర్లు అభ్యంతరం తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 45.85 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. 27 లక్షల టన్నుల దిగుబడి వచ్చినట్లు అంచనా వేస్తున్నారు. మంత్రి హామీతో రైతులకు కనీస మద్దతు ధర దక్కనుంది. ఈ చర్చల ఫలితంగా.. నవంబర్ 19 నుంచి పత్తి కొనుగోళ్లు యథావిధిగా ప్రారంభమవుతాయని మంత్రి ప్రకటించారు.సీసీఐ(కాటన్ కార్పొరేషన ఆఫ్ ఇండియా), కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ మధ్య నెలకొన్న వివాదం కారణంగా కొనుగోళ్లు నిలిచిపోయాయి. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్



విధానం, అలాగే ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయడం, అన్ని కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించకపోవడం వంటి కఠిన నిబంధనలపై మిల్లర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోసియేషన్‌తో పలుమార్లు చర్చలు జరిపారు. నవంబర్ 17న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి, తేమ నిబంధనలు సడలించాలని.. ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలు షరతును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్చల తర్వాత.. నవంబర్ 19 నుంచి పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని.. త్వరలోనే అన్ని జిల్లాలలో జిన్నింగ్ మిల్లులు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతా యని మంత్రి తుమ్మల గుడ్ న్యూస్ చెప్పారు.తెలంగాణలో ఈ వానాకాలం సీజన్‌లో పత్తి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా ఉంది. రాష్ట్రంలో 45.85 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం.. సుమారు 27 లక్షల టన్నుల పత్తి దిగుబడి వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటివరకు సీసీఐ కేవలం 67 వేల మంది రైతుల నుంచి 1.18 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.కొనుగోళ్ల ను నిలిపివేయడం వెనుక ప్రతిపక్ష నాయకులు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. రైతులు అలాంటి ఉచ్చులో పడొద్దని సూచించారు. జిన్నింగ్ మిల్లర్లకు ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం ద్వారా క్వింటాలుకు కనీస మద్దతు ధర లభించి.. రైతులు నష్టపోకుండా ఉంటారు.

# వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

**హైదరాబాద్, నవంబరు18 :** వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ శివశంకర్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఓ పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం లో.. ఆయనపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వేటు వేసింది. కొన్ని నెలల క్రితమే ఇక్కడ పనిచేసిన రాజేశ్ అనే సబ్ రిజిస్ట్రార్ అనిశాకు చిక్కడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ క్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివశంకర్‌కు సబ్




రిజిస్ట్రార్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది తెలంగాణ ప్రభుత్వం. హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 200 సర్వే నంబరులో వివాదానికి కారణమైన ఓ పార్కు స్థలం ఉంది.ఈ ప్రాంతంలో పూర్వకాలంలో ఉన్న లే అవుట్(అనధికారిక) ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. స్థానికులు వివిధ కోర్టులను ఆశ్రయించి అనుమతులు తీసుకుని రిజిస్ట్రేషన్లు చేయించు కుంటున్నారు. ఈ క్రమంలోనే పార్కు ఉన్న ప్రాంతానికి కూడా బై నంబరుతో కొందరు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయగా.. సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. ఈ వ్యవహారంపై స్థానికులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు.పలు డాక్యుమెంట్లకు ఒకే ప్రాంతం ఫొటోలు చూపించినా రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం, పార్కు స్థలం ఉన్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. అయినా సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ ఉదాసీనంగా వ్యవహరించినట్లు తేలింది. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలోనే వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ తప్పు ఉందని విచారణలో గుర్తించడంతో సస్పెన్షన్ వేటు వేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఇటీవల అవినీతి నిరోధక శాఖ దాడుల నేపథ్యంలో కార్యాలయాల్లో ఉన్న లోపాలపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ సంబంధిత ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు అసహనం వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

# బతుకమ్మ చీరల పంపిణీకి అంతా సిద్ధం

**హైదరాబాద్, నవంబర్ 19:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సంద ర్భంగా బుధవారం (నవంబర్ 19) ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ పంపిణీ ద్వారా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చేనేత వస్త్రాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్ర మంపై మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారితో పాటు ఉన్నతా ధికారులతో సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతీ మహిళకు నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడకుండా, నాణ్యమైన చీరలను అందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కోటి చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులే తయారు చేస్తున్నారు. ఈ భారీ ఆర్డర్ ద్వారా స్థానిక చేనేత పరిశ్రమకు , కార్మికులకు ఆర్థికంగా భారీ చేయూ త లభించనుంది.పంపిణీ ప్రక్రియ



పూర్తిగా పారదర్శకంగా జరిగేలా సాంకేతికతను వినియోగించు కోవాలని, నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సీఎం సూచించారు. పెద్ద సంఖ్యలో చీరలు ఉత్పత్తి అవుతున్న నేపథ్యం లో. పంపిణీ ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండేందుకు, ముఖ్యమ ంత్రి దీనిని రెండు దశల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.మొదటి దశలో భాగంగా.. ఇందిరా గాంధీ గారి జయంతి రోజు నుంచి ప్రారంభించి.. డిసెంబరు 9 (తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం) వరకు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేయాలి. మిగిలిన పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు మార్చి 1 నుంచి మార్చి 8 వరకు చీరల పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సెక్రటేరి యట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలతో నేరుగా ముఖాముఖి మాట్లాడనున్నారు. రాష్ట్ర మంత్రు లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ద్వారా మహిళల గౌరవాన్ని పెంచడంతో పాటు, చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యం.

# స్థానిక ఎన్నికల్లో మహిళా ఓట్ల కోసమే ఇందిరమ్మ చీరల పంపిణీ

**తుంగతుర్తి, నవంబర్ 19 :** కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో మహిళల ఓట్లు దండుకోవడానికే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. బుధవారం మండలంలోని బండరామారంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు ప్రతి మహిళకు చీర అందించి వారి కండ్లల్లో ఆనందాన్ని



కల్పిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి పండుగ లేకపోయినా మహిళల పట్ల కపట ప్రేమ చూపిస్తుందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ యెడల మహిళలు వ్యతిరేకత పెంచుకుని కోపంతో ఉన్నారని గ్రహించిన ప్రభుత్వం ఎలాగైనా సర్పంచ్ ఎన్నికల్లో చీరలు పంపిణీ చేసి మహిళల ఓట్లు దండుకుందామనే చూస్తుందన్నారు. కానీ మహిళలు నమ్మే పరిస్థితిలో లేరని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు తగిన బుద్ధి చెప్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# వారి వల్లే పార్టీ ఓడిపోయింది బీఆర్ఎస్ కేడర్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, నవంబర్ 19:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ ఓటమిని చవిచూసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఎన్నిక అనివార్యమవగా.. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు గులాబీ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను బరిలో నిలిపింది. సెంటిమెంట్‌తో జూబ్లీహి ల్స్ ఎన్నికల్లో గెలవాలని భావించినప్పటికీ ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే పట్టంకట్టారు. ఫలితంగా ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఈ క్రమంలో ఉప ఎన్నికలో ఓటమికి కారణాలపై జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు సమా వేశమయ్యారు. ఉప ఎన్నికల్లో ఓటమికి కారణాలపై సమీక్ష సమా వేశం నిర్వహించారు.మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బైపోల్స్‌లో



ఓటమిపై కార్యకర్తల నుంచి కేటీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. సొంత పార్టీ నాయకుల్లో కొందరు.. కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారని పలువురు కార్యకర్తలు ఆరోపించారు. సొంత పార్టీ నేతలు సరిగా పనిచేయకపోవడం వలనే బీఆర్ఎస్ ఓడిపోయిం దని గులాబీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. స్థానిక నేతలు, జిల్లాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతల మధ్య సమన్వయ లోపం కూడా ఓటమికి కారణమని నేతలకు చెప్పారు.స్థానిక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు బైపోల్స్‌ను పెద్దగా పట్టించుకోలేదని.. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు కరువయ్యారని పార్టీ కార్యకర్తలు తెలిపారు. కాంగ్రెస్ పోల్ మేనేజ్‌మెంట్‌ను ఎదుర్కోలేకపో వటం కూడా ఓటమికి కారణమని సమావేశంలో బీఆర్ఎస్ క్యాడర్ పేర్కొంది.

# శబరిమలలో తెలుగు అయ్యప్ప స్వాములకు ఘోర అవమానం

**హైదరాబాద్, నవంబర్ 19:**/శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లిన తెలుగు భక్తులకు అక్కడ ఘోర అవమానం జరిగింది. అక్కడ సెక్యూరిటీగా ఉన్న పోలీసు.. అయ్యప్ప స్వాముల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం.. దానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇక ఈ ఘటనపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. ఆ పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు.కేరళలోని ప్రసిద్ధ శబరిమల ఆలయంలో మకరవిళక్కు పూజల కోసం ఇటీవలె దర్శనాలు ప్రారంభం అయ్యాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా లక్షలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తులు.. శబరిమలకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడ భారీ ఎత్తున క్యూలైన్లు కిలోమీటర్ల మేర పెరిగిపోయాయి. రద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక కొత్తగా శబరిమలకు వెళ్లిన వారికి దర్శనాలకు ఎలా వెళ్లాలి.. ఎక్కడ క్యూలైన్లు ఉంటాయి.. ఎటు వైపు నుంచి వెళ్లాలో తెలియక తికమక పడుతున్నారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన భక్తులకు శబరిమలలో తీవ్ర అవమానకర సంఘటన ఎదురైంది. ఈ ఘటనపై స్పందించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పశ్చిమ గోదావరి



జిల్లాకు చెందిన కొందరు అయ్యప్ప స్వాములు.. తాజాగా శబరిమలకు వెళ్లగా.. దర్శనం కోసం క్యూలైన్ ఎక్కడ అని అడిగినందుకు అక్కడ ఉన్న ఓ కేరళ పోలీస్ అధికారి అసభ్య చేష్టలకు దిగాడు. తన ప్యాంట్ జిప్ ఓపెన్ చేసి అసభ్యకరంగా సైగలు చేసినట్లు ఆ అయ్యప్ప స్వాములు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక ఆ పోలీస్ అధికారి చేసిన సైగలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఆ పోలీస్ అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు.. శబరిమల యాత్రలో తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన స్వాములతో అక్కడి పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని వస్తున్న వార్తలు, వీడియోల ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా మండిపడ్డారు. శబరిమల అయ్యప్పను దర్శించుకోవడానికి అయ్యప్ప స్వాములు వస్తే.. వారితో పోలీసులు ఇలా దురుసుగా వ్యవహరించడం అంగీకరించే విషయం కాదని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప స్వాములతో అనుచితంగా ప్రవర్తించిన కేరళ పోలీసుపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రాజీ సింగ్ డిమాండ్ చేశారు.ప్రత్యేక కోఆర్డినేటర్ నియామకంపై సీఎంలకు రాజాసింగ్ విజ్ఞప్తిప్రతీ సంవత్సరం కేరళలో జరిగే మండల, మకరవిళక్కు పూజల కోసం దేశవ్యాప్తంగానే కాకుండా.. తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది భక్తులు శబరిమలకు వెళ్తున్న నేపథ్యంలో.. వారికి అన్ని సౌకర్యాలు, మార్గదర్శనం అందించేందుకు ప్రత్యేకంగా ఒక కో ఆర్డినేటర్‌ని నియమించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. భక్తుల సమస్యలు పరిష్కరించేందుకు.. శబరిమలలో భాషకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వారికి సహాయ పడేందుకు ఈ కోఆర్డినేటర్ ఎంతో అవసరమని ఈ సందర్భంగా రాజాసింగ్ తెలిపారు.

# కమీషన్ల కోసమే ఉమామహేశ్వర రిజర్వాయర్

**నాగర్ కర్నూల్ :** కాంగ్రెస్ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి ఉమామహేశ్వర రిజర్వాయర్ ను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని బల్మూరు రైతులు ఆరోపించారు. భూముల జోలికి వస్తే ఖబర్దారని రైతులు హెచ్చరించారు . కాంగ్రెస్ ప్రభుత్వానికి పంట బోనస్ ఇవ్వడానికి మొఖం లేదు కానీ రిజర్వాయర్ కడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో



ఉమామహేశ్వర రిజర్వాయర్ కోసం ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు.ఎన్నికల సమయంలో ఆలయం ఎదుట హామీలిచ్చి రిజర్వాయర్‌ను కట్టమని చెప్పినా నాయకులే నేడు రైతులకు అవసరం లేని రిజర్వాయర్ నిర్మించేందుకు బలవంతంగా భూమలు లాక్కోవాలని చూస్తే సహించబోమని అన్నారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, ఇంజినీర్లను బతికించడానికి ప్రాజెక్టును కడుతున్నారని విమర్శించారు.ప్రాజెక్టు జోలికి రావొద్దని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, రిజర్వాయర్ కోసం విలువైన మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామిక దేశంలో రాజరీక పాలన సాగదని హెచ్చరించారు.

# టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్‌ను తొలగించాలని డిమాండ్



తొలి టెస్టులో దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్ పిచ్‌పై పెద్ద దుమారమే రేగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన విషయం తెలిసిందే. మెడ గాయంతో ఆసుపత్రిలో చేరి మ్యాచ్ మొత్తానికి దూరమయ్యాడు. అయితే, పిచ్ తొలి రోజు నుంచే బంతి బౌన్స్‌తో పాటు టర్న్ అవడం కనిపించింది. మ్యాచ్ ముగిసిన అనంతరం అభిమానులతో పాటు మాజీలు సైతం టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపై తీవ్ర విమర్శలు గుప్పించడంతో పాటు ప్రశ్నలు లేవనెత్తారు. టెస్ట్ కోచ్‌గా గంభీర్‌ను తొలగించాలని డిమాండ్లు కూడా వచ్చాయి. తాజాగా బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, క్యాబ్ చీఫ్ సౌరవ్ గంగూలీ గంభీర్‌ను తొలగించాలనే డిమాండ్లపై స్పందించారు. గౌతమ్ గంభీర్‌ను తొలగించే ప్రశ్నే లేదని.. శుభ్‌మన్ నేతృత్వంలోని ఇంగ్లండ్‌లో రాణించిందని గుర్తు చేశారు మాజీ కెప్టెన్.స్వదేశంలోనూ గొప్పగా రాణిస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌ను ఇలా ఎందుకు తయారు చేశారనే దానిపై చర్చ సాగుతుండగా.. ఓ చర్చలో ఈ విషయంలో మిమ్మల్ని సంప్రదించారా? అని ప్రశ్నించగా.. గంగూలీ మాట్లాడుతూ ఇందులో తన ప్రమేయం ఏమీ లేదన్నారు. టెస్టు మ్యాచుకు నాలుగు రోజుల ముందు వికెట్ తయారీ పనిని బీసీసీఐ క్యూరేటర్లు చేపడుతారని.. క్యాబ్‌కు సొంత క్యూరేటర్ బృందం ఉంటుందన్నారు. కానీ, టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి రిక్వెస్ట్‌లు వస్తాయని.. వారి అభ్యర్థలన మేరకు పిచ్ తయారు చేస్తారన్నారు. ఈడెన్ గార్డెన్స్ భారత బ్యాట్స్‌మెన్‌కు పిచ్ అనుకూలంగా లేదని బీసీసీఐ మాజీ చైర్మన్ అంగీకరించారు. ఈడెన్ గార్డన్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ సైతం స్పందించారు. టీమ్ మేనేజ్‌మెంట్, కోచ్ కోరిక మేరకు పిచ్ తయారు చేసినట్లు సుజన్ స్పష్టం చేశారు.

# స్పిన్ ఆడటం ఎలా టీమ్‌ఇండియా స్పెషల్ ఫోకస్



కోల్‌కతా: తొలి టెస్టులో దక్షిణాఫ్రికా స్పిన్ మాయలో విలవిల్లాడి ఓటమిపాలవడంతో తీవ్ర విమర్శలెదుర్కొంటున్న భారత జట్టు.. రెండో టెస్టులో సఫారీ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కోవడంపై దృష్టి సారించింది. కోల్‌కతా టెస్టు ముగిసినా ఇంకా ఇక్కడే ఉన్న టీమ్‌ఇండియా.. మంగళవారం ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌లో స్పిన్నర్లను ఎదుర్కొనే దానిపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టింది. మొదటి టెస్టులో 8 మంది బ్యాటర్లు జట్టులో ఉన్నా రెండో ఇన్నింగ్స్‌లో 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడ్డ మెన్ ఇన్ బ్లూ.. గువహతిలో అలాంటిది పునరావృతం కాకుండా ఉండేందుకు నెట్స్‌లో ముమ్మర సాధన చేసింది. ప్రాక్టీస్‌లో భాగంగా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కలిసి.. ధృవ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్ బ్యాటింగ్‌ను దగ్గర్నుంచి పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. త్రో డౌన్ స్పెషలిస్టులతో పాటు వాషింగ్టన్, ఇతర స్పిన్నర్లతో బంతులు వేయిస్తూ స్వీప్ షాట్లు, రివర్స్ స్వీప్‌లు మరింత మెరుగ్గా ఆడాలనేదానిపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా గంభీర్.. జురెల్, సుదర్శన్‌తో ప్యాడ్లు లేకుండా ప్రాక్టీస్ చేయించడం గమనార్హం. ఒకటే కాలుకు ప్యాడ్ కట్టుకుని ఆడటం వల్ల.. ఎల్బీ రూపంలో ఔట్ కాకుండా ఉండటంతో పాటు ఎక్కువ భాగం బ్యాట్‌ను కాలుకు అడ్డంగా పెట్టడంతో స్పిన్నర్లను మెరుగ్గా ఆడేందుకు ఆస్కారముంటుంది. ఈ విధానం కొంత ప్రమాదంతో కూడుకున్నదే అయినప్పటికీ గౌతీ మాత్రం గువహతిలో హర్మర్, కేశవ్‌ను నిలువరించేందుకు ఇదే మెరుగైన పద్ధతని భావించినట్టు తెలుస్తున్నది. ఇక ప్రాక్టీస్‌లో జురెల్, సాయికి సుందర్ కొంతసేపు బౌలింగ్ చేసి తర్వాత అతడూ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. తొలి టెస్టులో సుదర్శన్ ఆడకపోయినా రెండో టెస్టులో కెప్టెన్ గిల్ ఆడటం అనుమానంగానే ఉన్న నేపథ్యంలో సాయిని తుది జట్టులో ఆడించే అవకాశముంది. అయితే ఎప్పట్లాగే అతడ్ని మూడో స్థానంలోనే ఆడిస్తారా? లేక కోల్‌కతా మాదిరిగా సుందర్‌ను కొనసాగిస్తారా? అన్నది ప్రస్తుతానికి సస్పెన్సే! శనివారం నుంచి గువహతి వేదికగా రెండో టెస్టు మొదలవుతుంది.భారత్‌కు రెండో విజయందోహా: ఆసియా రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత జట్టు రెండో విజయాన్ని నమోదుచేసింది. మంగళవారం దోహా వేదికగా జరిగిన గ్రూప్–బీ మ్యాచ్‌లో భారత్ 'ఏ'.. 6 వికెట్ల తేడాతో ఒమన్‌పై అలవోక విజయం సాధించింది. ఒమన్ నిర్దేశించిన 136 పరుగుల ఛేదనను యువ భారత్.. 17.5 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఛేదనలో హర్ష్ దూబె (53లి) అర్ధ శతకంతో రాణించాడు. అంతకుముందు ఒమన్ తరఫున వసీమ్ అలీ (54) రాణించడంతో ఆ జట్టు నామమాత్రపు స్కోరు చేయగలిగింది.

# వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయిన రోహిత్ శర్మ



భారత వెటరన్ బ్యాటర్ రోహిత్ శర్మ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. అది కూడా కేవలం ఒక్క పాయింట్ తేడాతో కోల్పోవడం గమనార్హం. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో సెంచరీ చేసిన న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ (782 పాయింట్లు) రెండు స్థానాలు ఎగబాకి టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. రోహిత్ (781 పాయిట్లు) రెండో స్థానానికి పడిపోయాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ (764), శుభ్‌మన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు.మరోవైపు వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం అందుకున్న రెండో న్యూజిలాండ్ ప్లేయర్ గా డారిల్ మిచెల్ నిలిచాడు. అంతకుముందు 1979లో గ్లెన్ టర్నర్ ఈ ఘనత సాధించాడు. కివీస్ జట్టుకు చెందిన మార్టిన్ క్రోవ్, ఆండ్రూ జోన్స్, రోజర్ ట్వోస్, నాథన్ ఆస్టిల్, కేన్ విలియమ్సన్, మార్టిన్ గప్టిల్, రాస్ టేలర్ వంటి ఆటగాళ్లు టాప్–5లో నిలిచినా వీరిలో ఒక్కరు కూడా అగ్రస్థానానికి చేరుకోలేకపోయారు. ఈ వన్డే ర్యాకింగ్స్ లో టీమిండియా ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఒక్కో స్థానం మెరుగై వరుసగా 8వ, 16వ ర్యాంకులకు చేరుకున్నారు.ఇక కోల్‌కతా వేదికగా భారత్‌తో జరిగిన తొలి టెస్టులో రెండో ఇన్నింగ్స్ లో అర్ధ శతకం చేసిన సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బావుమా రెండు స్థానాలు జంప్ ఎగబాకి ఐదో స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ ఐదు నుంచి ఏడో ర్యాంకుకు పడిపోగా.. శుభ్‌మన్ గిల్ రెండు స్థానాలు మెరుగై 11వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ నాలుగు స్థానాలు దిగజారి 12వ ర్యాంకులో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో సౌతాఫ్రికాతో తొలి టెస్టులో ఆరు వికెట్లు పడగొట్టిన జస్‌ప్రీత్ బుమ్రా టాప్ ప్లేస్లో కొనసాగుతున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండు స్థానాలు మెరుగై 13వ ర్యాంకులో ఉన్నాడు. కల్దీప్ కెరీర్‌లోబెస్ట్ ర్యాంక్ ఇదే. రవీంద్ర జడేజా నాలుగు స్థానాలు ఎగబాకి 15వ ర్యాంకుకు చేరుకున్నాడు.

# రంజీ ట్రోఫీలో రింకూ సింగ్ ఊచకోత



రంజీ ట్రోఫీలో టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్‌చెలరేగుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ తనదైన బ్యాటింగ్‌తో సెంచరీల మోత మోగిస్తున్నాడు. ఈ టోర్నీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్.. బుధవారం తమిళనాడుతో డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో విజృంభించాడు. 247 బంతుల్లో17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176పరుగుల భారీ స్కోర్ చేశాడు. అందరూ డబుల్ సెంచరీ చేస్తాడని భావించినా.. తృటిలో చేజార్చుకున్నాడు.రంజీ ట్రోఫీలో భాగంగా తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌తొలి ఇన్నింగ్స్‌లో 145.1 ఓవర్లలో 460 పరుగుల భారీ స్కోర్ చేసింది. 5 పరుగుల వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తమిళనాడు ఆఖరి రోజు(బుధవారం) ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 103 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ ఫలితం తేలే పరిస్థితి లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దాంతో నిర్ణీత సమయం కంటే ముందే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు ఫస్ట్ ఇన్నింగ్స్ లో 455 పరుగుల భారీ స్కోర్ చేసింది.బాబా ఇంద్రజిత్(149), ఆండ్రూ సిద్దార్థ్(121) శతకాలతో రాణించారు. ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ భారీ శతకంతోనే యూపీ ఓటమిని తప్పించుకుంది. ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లో కూడా రింకూ సింగ్ 165 పరుగులతో అజేయంగా నిలిచాడు. తమిళనాడుపై చేసిన శతకం రింకూ సింగ్‌కు 9వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. వరుసగా రెండో 150o స్కోర్. 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 59.07 సగటుతో రాణించిన రింకూ సింగ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. యూపీ తరఫున ఐదో స్థానంలో ఆడుతూ అద్భుతంగా రాణిస్తున్న రింకూ సింగ్‌ను అదే స్థానంలో ఆడించాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్కు నెటిజన్లు సూచిస్తున్నారు.

# ఆధార్ కార్డ్ దుర్వినియోగానికి చెక్




ఆధార్ కార్డు భద్రత దృష్ట్యా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది. వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, ఆఫ్‌లైన్ ధృవీకరణను పూర్తిగా తొలగించడానికి, కార్డుదారుడి ఫోటోకోడ్‌తో ఆధార్ కార్డులను జారీ చేయడాన్ని పరిశీలిస్తోంది. ఆధార్ కోసం కొత్త యాప్‌పై ఆన్‌లైన్ సమ్మిట్‌లో భువనేష్ కుమార్ ఈ మేరకు వెల్లడించారు.హెూటళ్లు, ఈవెంట్ నిర్వాహకులు, ఇతర సంస్థల ద్వారా ఆఫ్‌లైన్ ధృవీకరణను తొలగించడానికి, వ్యక్తిగత గోప్యతను కాపాడుతూ ఆధార్‌ను ఉపయోగించి వయస్సు ధృవీకరణ ప్రక్రియను మెరుగుపరచడానికి డిసెంబర్‌లో కొత్త నియమాన్ని ప్రవేశపెట్టాలని పరిశీలిస్తున్నట్లు భువనేష్ కుమార్ తెలిపారు. ఆదార్ కార్డుపై ఏవైనా అదనపు వివరాలు ఎందుకు అవసరమో పరిశీలిస్తున్నామని భువనేష్ కుమార్ చెప్పారు. అందులో ఫోటో, కోడ్ మాత్రమే ఉండాలని ఆయన అన్నారు. "మేము మరింత సమాచారాన్ని ప్రింట్ చేస్తే, ప్రజలు దానిని నమ్ముతారు. దానిని ఎలా దుర్వినియోగం చేయాలో తెలిసిన వారు అలాగే చేస్తూనే ఉంటారు" అని ఆయన అన్నారు.ఆధార్ చట్టం ప్రకారం, ఏ వ్యక్తి ఆధార్ నంబర్ లేదా బయోమెట్రిక్ సమాచారాన్ని ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ కోసం సేకరించడం, ఉపయోగించడం, నిల్వ చేయడం సాధ్యం కాదు. అయినప్పటికీ, చాలా సంస్థలు ఆధార్ కార్డుల ఫోటోకాపీలను సేకరించి నిల్వ చేస్తున్నాయి. ఆధార్ కార్డ్ కాపీలను ఉపయోగించి ఆఫ్‌లైన్ వెరిఫికేషన్‌ను తొలగించడానికి ఒక చట్టం అమలులో ఉంది. దీనిని డిసెంబర్ 1న ఆధార్ అథారిటీ పరిశీలిస్తుందని భువనేష్ కుమార్ చెప్పారు. ఆధార్‌ను ఎప్పుడూ డాక్యుమెంట్‌గా ఉపయోగించరాదని ఆయన అన్నారు. దీనిని ఆధార్ నంబర్ ద్వారా మాత్రమే ప్రామాణీకరించాలి. %రు=% కోడ్ ఉపయోగించి ధృవీకరించాలి. లేకపోతే, దీనిని నకిలీ డాక్యుమెంట్‌గా పరిగణించవచ్చని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధిలో ఉన్న కొత్త యాప్ గురించి వివరించడానికి బ్యాంకులు, హెూటళ్ళు, ఫిన్‌టెక్ కంపెనీలు మొదలైన అనేక మంది లబ్ధిదారులతో సంయుక్త సమావేశం నిర్వహి ంచింది. ఇది త్వరలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్‌కు అనుగుణంగా ఆధార్ ప్రామాణీకరణ సేవలను మరింత మెరుగుపరిచే కొత్త యాప్, 18 నెలల్లో పూర్తిగా పనిచేయడం ప్రారంభిస్తుంది. వినియోగదారులు తమ చిరునామా రుజువులను అప్‌డేట్ చేసుకోవచ్చు. మొబైల్ ఫోన్లు లేని కుటుంబ సభ్యులను జోడించగలరు. కుటుంబంలోని ఆధార్ హెూల్డర్ల మొబైల్ నంబర్‌లను అప్‌డేట్ చేయడానికి కొత్త యాప్ ముఖ గుర్తింపును కూడా ఉపయోగిస్తుందని అధికారి ఒకరు తెలిపారు.యాప్ ఎలా పని చేస్తుంది?ఈ కొత్త యాప్ యాప్ స్థానంలో ఉంటుంది. వివిధ ప్రయోజనాల కోసం వ్యక్తులను ధృవీకరించాల్సిన వివిధ సంస్థలకు ప్రామాణీకరణ ప్రక్రియను సులభతరం చేస్తుందని భువనేష్ కుమార్ చెప్పారు. ఈ కొత్త యాప్ యాప్ ద్వారా నిర్వహించే ఆధార్ ధృవీకరణ మాదిరిగానే పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రామాణీకరణ సేవ వివిధ ఉపయోగాలను కలిగి ఉంటుంది. ఆధార్ ప్రామాణీకరణ సేవల కోసం కొత్త ఉపయోగాలపై సంస్థలు %ఖ×ణూ×%కి అభిప్రాయాన్ని అందించగలవని ఆయన అన్నారు. ఈవెంట్‌లు, సినిమా హాళ్లు, కనీస వయోపరిమితి 18 సంవత్సరాలతో కొన్ని ఉత్పత్తుల కొనుగోలు, అలాగే విద్యార్థుల ధృవీకరణ, హెూటళ్లలో చెక్–ఇన్, నివాస సంఘాలలోకి ప్రవేశించడం వంటి వివిధ పరిస్థితులలో వ్యక్తులను ధృవీకరించడంలో ఈ కొత్త యాప్ సహాయపడుతుందని మరో అధికారి తెలిపారు.ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ రిక్వైరింగ్ ఎంటిటీస్ వ్యవస్థలను నవీకరించడానికి అధికారిక అధికారం ఆన్‌లైన్‌లో వివరాలను ప్రచురించింది. ఆధార్ నంబర్ హెూల్డర్‌లను ఆన్‌లైన్‌లో భౌతిక ఉనికికి రుజువుగా ధృవీకరించడానికి ఈ కొత్త వ్యవస్థను ఉపయోగించవచ్చని పేర్కొన్నారు. ఆధార్ హెూల్డర్ కోడ్‌ను స్కానర్‌కు చూపిస్తారని అధికారి తెలిపారు. అప్పుడు సిస్టమ్ ముఖ ధృవీకరణ కోసం ప్రాంప్ట్ చేస్తుంది. ఇది ఆధార్ నంబర్ హెూల్డర్ ఉనికికి రుజువుగా కూడా ఉపయోగపడుతుంది. "త్వరలో కోసం ఒక అప్లికేషన్‌ను తెరుస్తాము" అని అధికారులు తెలిపారు. "వివరాలను ధృవీకరిస్తాము. ఆమోదించిన తర్వాత, ఆధార్ డేటాబేస్ నుండి డేటాను అప్‌డేట్ చేయడానికి కోడ్‌ను యాక్సెస్ చేయడానికి సాంకేతిక ఏకీకరణను ప్రారంభించాల్సి ఉంటుంది." అని అధికారులు వివరించారు.

# రూ.50 వేల జీతంతో 2 కోట్లు ఎలా సంపాదించాలి అద్భుతమైన ఫార్ములా



మీరు తక్కువ సమయంలో నిబంధనల ప్రకారం పెట్టుబడి పెడితే, మీకు త్వరగా ఫలితాలు వస్తాయి. అలాంటప్పుడు మీరు 50 వేల జీతంతో 2 కోట్లు కూడా సంపాదించవచ్చు. పెట్టుబడి నుండి మంచి ఫలితాలను పొందడానికి ఖర్చు పరిమితిని నిర్ణయించడం ఒక పెద్ద సమస్య. ప్రతి నెలా పెట్టుబడిదారుడు తన జీతంలో కొంత భాగాన్ని పెట్టుబడి కోసం కేటాయించాలి. 2 కోట్ల లక్ష్యం కోసం 50–30–10–10 నియమాన్ని పాటించడం చాలా ముఖ్యం. నిపుణులు జీతాన్ని నాలుగు భాగాలుగా విభజించమని సలహా ఇస్తున్నారు. అవసరమైన ఖర్చులు, అభిరుచులు, పొదుపులు, పెట్టుబడులు.ఈ సూత్రాన్ని ఎలా అనుసరించాలి?స్టెప్– 1: ఉదాహరణకు, రూ. 50,000 జీతంలో రూ. 25,000 (50%) అద్దె, యుటిలిటీలు, పిల్లల చదువు, కిరాణా సామాగ్రి, రవాణా మరియు వంటి ముఖ్యమైన ఖర్చులకు కేటాయించవచ్చు. ఈ ఖర్చులు చాలా ముఖ్యమైనవి. అందుకే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి.స్టెప్ 2: ఆ తర్వాత మిగిలిన 15,000 (30%) హాబీలు, జీవనశైలి కార్యకలాపాలకు ఖర్చు చేయాలి. ఇందులో బయటకు వెళ్లడం, సినిమాలు చూడటం, ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం, బయట తినడం వంటివి ఉంటాయి. ఈ ఖర్చు సమతుల్య, ఆనందదాయకమైన జీవితాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది.స్టెప్ –3: మిగిలిన మూడవ భాగం 5,000 (10%) పెట్టుబడి కోసం ఇవ్వాలి. దీనిలో నుండి డబ్బును మ్యూచువల్ ఫండ్ , స్టాక్ మార్కెట్, బంగారం లేదా %ప్రాఖీ% వంటి ప్రదేశాలలో ఉంచాలి. అక్కడ అది కాలక్రమేణా పెరుగుతుంది.మిగిలిన డబ్బును మీరు దేనికి ఇస్తారు?చివరి 10% అంటే, 5,000. అత్యవసర నిధి, బీమా కోసం రిజర్వ్ చేయాలి. ఇది వైద్య అత్యవసర పరిస్థితులు లేదా ఊహించని ఖర్చుల విషయంలో రక్షణ కల్పిస్తుంది.ఇది కూడా చదవండి: నుండి రూ. 60 లక్షల గృహ రుణం తీసుకోవడానికి మీ జీతం ఎంత ఉండాలి. ఎంత?రూ.2 కోట్ల నిధిని ఎలా సేకరించాలి?రూ.50,000 జీతం నుండి రూ.2 కోట్ల నిధిని సృష్టించడానికి క్రమశిక్షణా పెట్టుబడి అవసరం. 12% కాంపౌండ్ వార్షిక రాబడి () ఉన్న మ్యూచువల్ ఫండ్‌లో ప్రతి నెలా రూ.5,000 పెట్టుబడి పెడితే అది దాదాపు 31 సంవత్సరాలలో రూ.2 కోట్లకు పెరుగుతుంది. అయితే ఈ కాలపరిమితిని తగ్గించవచ్చు. నెలకు రూ. 5,000 తో ప్రారంభించి పెట్టుబడిని ఏటా 10% (స్టెప్–అప్ ) పెంచడం ద్వారా ఈ నిధి దాదాపు 25 సంవత్సరాలలో రూ. 2 కోట్లకు చేరుకుంటుంది. అదే సగటు 12%.జీతం పెరిగినప్పుడు పెట్టుబడిని పెంచాలి:జీతం పెరుగుదలతో పాటు వార్షిక పెట్టుబడిని పెంచడం నిధికి ఊతం ఇస్తుందని గుర్తుంచుకోండి. అలాంటప్పుడు ఆర్థిక లక్ష్యాలను వేగంగా చేరుకునే అవకాశం ఉంది. అయితే ఈ సందర్భంలో నిరంతర పెట్టుబడి చాలా ముఖ్యం. ఎవరైనా మధ్యలో ని ఆపివేస్తే ఫండ్‌లోని డబ్బు మొత్తం తగ్గవచ్చు. అదనంగా ప్రధాన ఆర్థిక విపత్తుల నుండి పెట్టుబడిని రక్షించడానికి టర్మ్, ఆరోగ్య బీమాను గుర్తుంచుకోవాలి.

# నో రిస్క్ నో లాస్ అతి తక్కువ పెట్టుబడితో చేతికి రూ.18లక్షలు



ప్రస్తుత ఆధునిక యుగంలో మార్కెట్ రిస్క్ లేకుండా సురక్షితమైన పెట్టుబడి, మంచి ఆదాయం కోసం చూస్తున్న ప్రతి ఒక్కరికీ పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక. ఈ పథకానికి పూర్తి ప్రభుత్వ హామీ ఉండడం వల్ల ఇందులో ఎలాంటి ప్రమాదం లేకుండా స్థిరమైన ఆదాయాన్ని ఆశించవచ్చు. తమ భవిష్యత్ నిధిని క్రమంగా పెంచుకోవాలని కోరుకునే వారికి ఈ పథకం చాలా అనుకూలంగా ఉంటుంది.ఈ పథకం అతి ముఖ్యమైన ప్రత్యేకత ఏమిటంటే.. ఇందులో వడ్డీని నెలవారీగా కాంపౌండింగ్ చేస్తారు. అంటే అసలుపై మాత్రమే కాకుండా ప్రతి నెలా జమ అయ్యే వడ్డీపై కూడా మళ్లీ వడ్డీని చెల్లించడం జరుగుతుంది. ఈ కాంపౌండింగ్ పద్ధతి ద్వారా పెట్టుబడిదారుని మొత్తం ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. ఈ పథకం యొక్క లాక్ ఇన్ కాలం 5 సంవత్సరాలు.ఈ పథకం అతి ముఖ్యమైన ప్రత్యేకత ఏమిటంటే.. ఇందులో వడ్డీని నెలవారీగా కాంపౌండింగ్ చేస్తారు. అంటే అసలుపై మాత్రమే కాకుండా ప్రతి నెలా జమ అయ్యే వడ్డీపై కూడా మళ్లీ వడ్డీని చెల్లించడం జరుగుతుంది. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏదీ లేదు.మీరు సింగిల్ లేదా జాయింట్ ఖాతాను తెరవవచ్చు. తల్లిదండ్రులు 10 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్ పిల్లల పేరు మీద కూడా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. కేవలం నెలకు కనీసం రూ.100 తో దీన్ని ప్రారంభించవచ్చు. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏదీ లేదు.ఇది 5 ఏళ్ల ప్రణాళిక అయినప్పటికీ అత్యవసరమైతే మూడు సంవత్సరాల తర్వాత దాన్ని మూసివేసే ఆప్షన్ ఉంది. అయితే వాయిదాలను ఆలస్యం చేస్తే ప్రతి రూ.100 కు రూ.1 చొప్పున జరిమానా వర్తిస్తుంది. దురదృష్టవశాత్తూ పెట్టుబడిదారుడు మరణించినట్లయితే, డిపాజిట్ మొత్తం, జమ అయిన వడ్డీ మొత్తం నామినీకి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఇది 5 ఏళ్ల ప్రణాళిక అయినప్పటికీ అత్యవసరమైతే మూడు సంవత్సరాల తర్వాత దాన్ని మూసివేసే ఆప్షన్ ఉంది. అయితే వాయిదాలను ఆలస్యం చేస్తే ప్రతి రూ.100 కు రూ.1 చొప్పున జరిమానా వర్తిస్తుంది. దురదృష్టవశాత్తూ పెట్టుబడిదారుడు మరణించినట్లయితే, డిపాజిట్ మొత్తం, జమ అయిన వడ్డీ మొత్తం నామినీకి ట్రాన్స్‌ఫర్ అవుతుంది.

## దేవుళ్లపై రాజమౌళి వ్యాఖ్యలు




వారణాసి సినిమా ఈవెంట్ కోసం రాజమౌళి ఎంతో శ్రమించారు. ఈవెంట్ ను సక్సెస్ చేయడానికి రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఆయన అనుకున్నట్లే ఈవెంట్ అంతా బాగా జరిగినప్పటికీ మధ్యలో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయి. దీంతో జక్కన్న కాస్త ఫ్రస్టేషన్ అయ్యారు. ఇదే క్రమంలో దేవుళ్లపై తనకు నమ్మకం లేదంటూ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇప్పటికే కొందరు రాజమౌళిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. వారణాసి గ్లింప్స్ వీడియో లేట్ అయితే ఏకంగా దేవుడినే తప్పు పడతావా? అంటూ కొందరు రాజమౌళిపై తీవ్రస్థాయిలో మండి పడుతున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు రాజమౌళి గాని వారణాసి ఈవెంట్ టీం గానీ అధికారికంగా స్పందించలేదు. అయితే జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది మాత్రం వారణాసి ఈవెంట్ వివాదంపై స్పందించాడు. ప్రియదర్శి హీరోగా వస్తున్న ప్రేమంటే మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హైపర్ ఆది హాజరయ్యారు. అతను మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు డైరెక్టర్లు, హీరోలపై ట్రోల్స్ చేయడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశాడు.'వారణాసి ఈవెంట్ లో రాజమౌళి దేవుడిని అవమానించలేదు. తన గ్లింప్స్ వీడియో కాస్త లేట్ అయిందని హనుమంతుడిపై అలిగాడు. అంతే తప్ప ఏ దేవుడిని అవమానించలేదు. సోషల్ మీడియాలో ఏదో ఒక రకంగా సినీ సెలబ్రిటీలను ట్రోల్ చేయాలనే వాళ్లు ఎక్కువైపోయారు. అందులో భాగంగానే రాజమౌళి ఏ పోస్టర్ వదిలినా దాన్ని ట్రోల్ చేస్తున్నారు. సినిమా కోసం ఎన్టీఆర్ గారు సన్నబడితే ట్రోలింగ్, అల్లు అర్జున్ నవ్వితే ట్రోలింగ్, సాయి ధర్మ్ తేజ్ ఆక్సిడెంట్ వల్ల మాట్లాడలేకపోయినా ట్రోలింగ్, ప్రభాస్ గారి లుక్స్‌పై ట్రోలింగ్, రామ్ చరణ్ గారి 'చికిరి' సాంగ్‌పై కూడా ట్రోలింగ్, ఆఖరికి చిరంజీవిపై ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేయడం అలవాటు అయింది. ఇలాంటివి తగ్గించుకోవాలి' అని హైపర్ ఆది చెప్పుకొచ్చాడు. మరి దీనిపై సినీ అభిమానులు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

## చీరలో అందాల తారలా

టాలీవుడ్ క్రేజీ బ్యూటీ, అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరసగా సినిమాలు చేస్తూ తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుంది. వరసగా అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది ఈ చిన్నది.యంగ్ బ్యూటీ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, క్యూట్ నెస్‌తో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. వరసగా సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ సంపాదించుకుంది.యంగ్ బ్యూటీ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, క్యూట్ నెస్‌తో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. వరసగా సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ సంపాదించుకుంది.పెళ్లి సంద%ఁ మూవీతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ, మొదటి సినిమాతో అందరి మనసు దోచేసింది.



తన గ్లామర్, నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు వరసగా అవకాశాలు దక్కాయి.పెళ్లి సంద%ఁ మూవీతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ, మొదటి సినిమాతో అందరి మనసు దోచేసింది. తన గ్లామర్, నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు వరసగా అవకాశాలు దక్కాయి.తర్వాత రవితేజ సరసన ధమాకా సినిమాలో నటించి, ఆ మూవీలో తన డాన్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. దీంతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది.తర్వాత రవితేజ సరసన ధమాకా సినిమాలో నటించి, ఆ మూవీలో తన డాన్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. దీంతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ చిన్నది. అయితే ఈ అమ్మడు చేసిన చాలా సినిమాలో డిజాస్టర్ అవ్వడంతో తెలుగులో అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చిన ఈ అమ్మడు, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మంచి ఫేమ్ తెచ్చుకుంది.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ చిన్నది. అయితే ఈ అమ్మడు చేసిన చాలా సినిమాలో డిజాస్టర్ అవ్వడంతో తెలుగులో అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చిన ఈ అమ్మడు, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మంచి ఫేమ్ తెచ్చుకుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఈ అందాల తార, తాజాగా చీరలో తన అందంతో కుర్రకారు మనసు దోచేస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఈ అందాల తార, తాజాగా చీరలో తన అందంతో కుర్రకారు మనసు దోచేస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## నా కథకు ఆయనే హీరో! అదిరిపోయిన ఆంధ్రా కింగ్ తాలుఖా ట్రైలర్




రామ్ భాగ్యశ్రీ బోర్సే జంటగా, రియల్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించిన చిత్రం ఆంధ్రా కింగ్ తాలుఖా. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి వంటి సెన్సిబుల్ చిత్రం తర్వాత మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నాడు.టైటిల్ ప్రకటన నుంచే మంచి బజ్ తెచ్చుకున్న ఈ సినిమా ఆపై వచ్చిన టీజర్, పాటలు అంచనాలను మరింతగా పెంచేశాయి. మరో వారంలో ఈ చిత్రం ప్రేక్షకుల ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మంగళవారం ఈ మూవీ అఫీషియల్ ట్రైలర్ రిలీజ్ చేశారు.ట్రైలర్ చూస్తుంటే మ్యాటర్ గట్టిగానే ఉన్నట్లు తెలుస్తోంది. సూర్య అనే సినిమా హీరోకు వీరాభిమాని అయిన సాగర్ అనే మధ్య తరగతి యువకుడి కథగా ఈ సినిమా తెరకెక్కినట్లు ఇట్టే అర్థమవుతుంది. ఉన్న ఊరిలో ఎన్నో అవమానాలు భరించిన సాగర్ తానేంటో, తన హీరో ఏంటో నిరూపించాలని డిసైడ్ అవడం.. అదే సమయంలో తన అభిమానిని కలవడం కోసం హీరో చేసే ప్రయత్నం నేపథ్యంలో సినిమా ఔట్ అండ్ ఔట్ ఎమోషనల్ జర్నీగా ఉండనున్నట్లు అర్థమవుతుంది. మీరూ ట్రైలర్ పై లుక్కేయండి.

## మళ్లీ చిక్కుల్లో బిగ్‌బాస్




బిగ్ బాస్ రియాలిటీ షోలు బుల్లితెర ప్రేక్షకులకు బాగానే ఎంటర్‌టైన్మెంట్ అందిస్తున్నాయి. అదే సమయంలో వివాదాలు కూడా ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా బిగ్ బాస్ కన్నడ షో ఈసారి వరుస వివాదాల్లో ఎదుర్కొంటోంది. షో వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందంటూ ఆ మధ్యన కర్ణాటక రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు బిగ్ బాస్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రియాలిటీ షో ను నిలిపివేయాలంటూ ఆదేశాలిచ్చింది. అయితే ఎలాగోలా ఈ వివాదం సమసిపోయింది. అయితే ఇప్పుడు ఈ రియాలిటీషో మరో వివాదంలో చిక్కుకుంది. 'బిగ్ బాస్ కన్నడ సీజన్ 12' పోటీదారు గిల్లిపై ప్రముఖ ఆర్టిస్ట్ హెచ్.సి. కుషాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుషాల దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా, మహిళా కమిషన్ బెంగళూరు పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.గిల్లి నట బిగ్ బాస్ ఇంట్లో అమ్మాయిలను వేధిస్తున్నారని ఆర్టిస్ట్ కుషాల ఆరోపించారు. అందుకే ఆమె మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా మహిళా కమిషన్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ లేఖ రాశారు. తన ఫిర్యాదు గురించి మీడియాకు వివరించారు కుషాల. గిల్లి అమ్మాయిలను హింసించడానికి బిగ్ బాస్ షోకు వచ్చాడని ఆమె ఆరోపించారు.'గిల్లి ఒక కమెడియన్. కానీ అతనికి కామెడీ అంటే ఏమిటో తెలియదు? అతను చేసే పనికి మీరు నవ్వితే, మీరు కొంచెం రిలాక్స్ అవ్వాలి. కానీ బిగ్ బాస్ షోలో అలా కాదు. అమ్మాయిలను హింసించడానికి గిల్లి బిగ్ బాస్ షోకు వచ్చాడు. ఇందుకోసమే అతనికి లక్షలు తీసుకుని మరీ రియాలిటీ షోకు రప్పించారు' అని కుషాల ఆరోపించారు. ఇది గిల్లి గురించి మాత్రమే కాదు. అమ్మాయిలను ఎగతాళి చేయడానికి ఈ రియాలిటీ షో ఉన్నట్లుంది. అశ్విని గౌడ మాట్లాడటం చూస్తే అమ్మాయిలకు స్ఫూర్తి దాయకంగా ఉంది. కానీ గిల్లి ఏ సందేశం ఇస్తున్నారు? అతనిని ఎందుకు హౌస్ లోకి తీసుకున్నారు?' అని కుశల ప్రశ్నించారు.

## నేను అలాంటి అమ్మాయిని కాను.

కాయదు లోహర్.. డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. కాయదు లోహర్.. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తన నటనతో ఈ చిన్నది మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆమె 2000 ఏప్రిల్ 11న అస్సాంలోని తేజ్‌పూర్‌లో జన్మించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ పూణేలో నివసిస్తోంది. గతంలో కొన్ని సినిమాలు చేసినప్పటికీ ఈ చిన్నది రీసెంట్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఇదిలా ఉంటే ఇప్పుడు కాయదు లోహర్ మెునీమధ్య ఊహించని చిక్కుల్లో పడింది. కాయదు లోహర్ వివాదంలో చిక్కుకుంది. టాస్మాక్ స్కామ్ తో సంబంధం ఉన్న నిందితులు నిర్వహించిన నైట్ పార్టీలో ఈ భామ పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి. దాంతో ఈ న్యూస్ కోలీవుడ్ లో తెగ వైరల్ అయ్యింది.తాజాగా దీని పై కాయదు స్పందించింది.



నైట్ పార్టీ కోసం రూ.35 లక్షలు తీసుకోవడం, మద్యం స్కామ్ తో సంబంధాల ఆరోపణలపై కాయదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. కాగా కొద్దిరోజుల క్రితం.. కాయదు లోహర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలు ఇప్పుడు కోలీవుడ్ లో తెగ వైరల్ అయ్యాయి. తమిళనాడు రాష్ట్ర మద్యం సంస్థ స్కామ్‌తో సంబంధం కలిగి ఉన్నాయని వార్తలు వచ్చాయి. %ఁజాఁ% దాడుల సమయంలో కాయదు లోహర్ కు ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులతో సన్నిహితంగా ఉన్నట్లు తేలింది. అంతే కాదు ఈ బ్యూటీ స్కామ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు నిర్వహించిన నైట్ పార్టీలకు హాజరైందని కూడా వెలుగులోకి వచ్చింది.ఆయన మనవడు ఇప్పుడు ఇండస్ట్రీలో తోపు.తాజాగా కాయదు లోహర్ మాట్లాడుతూ.. ప్రజలు తన గురించి ఇలా మాట్లాడటం కష్టంగా ఉందని తెలిపింది. పుకార్లను ఎదుర్కోవడం కష్టంగా ఉంది.. "ఇది అంత సులభం కాదు. నేను దీని గురించి చాలా కాలంగా ఆలోచిస్తున్నాను. నేను అలాంటి నేపథ్యం నుంచి రాలేదు. ఇలాంటివి నాకు చాలా కొత్త. ప్రజలు నా గురించి మాట్లాడుతున్న విధానం నన్ను బాధపెడుతుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నేను నిద్ర పోదామంటే, ప్రజలు నా గురించి ఇలా అనుకుంటున్నారనే ఆలోచన నాకు నిద్ర రానివ్వడం లేదు. ఎందుకంటే నేను ప్రపంచంలో ఎవరి గురించి కూడా ఇలా అనుకోను అంటూ ఎమోషనల్ అయింది కాయదు. అలాగే నేను ఎప్పుడూ ప్రజలతో కలిసిడిగా ఉండటానికి ప్రయత్నిస్తా.. నేను నా కలలను నెరవేర్చుకుంటూ వెళ్తున్నా.. నేను ఏమి తప్పు చేశానో నాకు తెలియదు. నేను ఈ కామెంట్లు చూసినప్పుడు, ప్రజలు దాని గురించి మాట్లాడుతున్నప్పుడు, చదవడం అంత సులభం కాదు. లేదు, నన్ను ఎందుకు టార్గెట్ చేసుకుంటున్నారు.? నేను ప్రేమను పంచుతానే ఉంటా. కృతజ్ఞతతో ఉంటాను అని చెప్పుకొచ్చింది.

## టాలెంట్ ఉన్న వారిని ఎవరు ఆపలేరు

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12%ఁఁ% రైల్వే కాలనీ' ఎక్సైటింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. "అందరికి నమస్కారం. 64 సినిమాలు చేశాను. రిలీజ్ డేట్ దగ్గర పడుతుంటే టాక్ ఏంటి, ఓపెనింగ్స్ ఏమిటి ? ఎలాంటి రివ్యూస్ వస్తాయనే టెన్షన్ గా ఉంటుంది. కానీ నాని ఫస్ట్ సినిమా చేస్తున్నాడు. తనకి ఎక్కడ టెన్షన్ లేదు( నవ్వుతూ) ఇంత కాన్ఫిడెన్స్ గా ఉండడానికి కారణం మా దగ్గర ఉన్న ప్రొడక్ట్ అంత స్ట్రాంగ్ గా ఉంది. నాని సినిమా చేస్తున్నప్పుడు విజయ్ ఎలా చేస్తాడో అని కన్సర్న్ తో ఉండేవారు హరీష్ గారు. అలాంటి గురువు ఎవరికైనా ఉండాలి. అనిల్ గారు కూడా నాని ఈ సినిమా చేస్తున్నప్పుడు అంతే కేర్ తీసుకున్నారు. ఇండస్ట్రీలో టాలెంట్ ఉన్న వారిని ఎవరు ఆపలేరు. నేను 35 మంది కొత్త డైరెక్టర్స్ తో పని చేశాను. దాంట్లో చాలా మంది సక్సెస్ అయ్యారు. కొంతమంది అవ్వలేదు. ఒక డైరెక్టర్ గారి అబ్బాయిగా నేను వాళ్ళ అందరితో ఎప్పుడూ ఉంటాను అని అన్నారు నరేష్.అలాగే ఆయన మాట్లాడుతూ.. నేను డైరెక్టర్ ఆర్టిస్ట్ ప్రొడ్యూసర్ ఆర్టిస్ట్ గా ఉండాలనుకుంటున్నాను. గెటప్ శ్రీను హర్ష జీవన్ ఎక్కడ విసుక్కోకుండా చాలా ఓపికతో ఈ సినిమా చేశారు. రమేష్ కాంప్రమైజ్ కాకుండా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఇలాంటి సినిమాలకి విజువల్స్ బ్యాగ్రౌండ్ స్కోర్స్ సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉండాలి. ఈ మాడింటిలో మేము సక్సెస్ అయ్యాం. భీమ్స్ గారికి నాకు ఇది చాలెంజింగ్ ఫిలిం. ఇలాంటి జానర్ సినిమా ఇప్పటివరకు ఎప్పుడు చేయలేదు. నువ్వా నేనా సమయంలో భీమ్స్ లో ఎంత కసి ఉందో ఇప్పుడు అంతే ఉంది. తను చాలా బిజీగా ఉండడం హ్యాపీగా ఉంది. ఈ సినిమా చూసిన తర్వాత నా గురించి కంటే భీమ్స్ గురించి ఎక్కువ రాస్తారు. కామాక్షి, అనిల్ ప్రొఫెషనల్ గా డాక్టర్స్. పొలిమేర లాంటి సినిమా చేసి తమను తాము ప్రూవ్ చేసుకుని అంచెలంచెలుగా ఎదిగి ఒక ప్యాషన్ తో వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాకి పనిచేసిన అందరూ కూడా సిన్సియర్ గా కష్టపడ్డారు. నా సామి రంగ చేసినప్పుడు నా కాలికి దెబ్బ తగిలింది. చిట్టూరి గారు సెంటిమెంట్ అన్నారు. (నవ్వుతూ) నిజంగా సినిమా పెద్ద హిట్ అయింది. ఈ సినిమా చేసినప్పుడు కూడా నా భుజానికి గాయమైంది. తప్పకుండా ఈ సినిమా కూడా చాలా పెద్ద హిట్ అవుతుంది. ప్రొడ్యూసర్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా ఈ సినిమాని తీశారు. సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నవంబర్ 21న ఈ సినిమా ప్రేక్షకులకు ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ కూడా ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.




Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com